

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


Voice of the leader

45 ఏళ్ళ నా రాజకీయ జీవితం మీద మచ్చ వేయడానికి ఎన్నో కుట్రలు జరిగాయి. కానీ ఎవరివల్లా కాలేదు. ఎందుకంటే నిప్పులా బతికా. తెలుగు ప్రజల బాగు గురించి ఆలోచించడం తప్ప, నాకు మరొక ధ్యాస ఉండదు. ప్రజల గురించి పోరాడుతున్నా కాబట్టే ఈ బెదిరింపులు...అక్రమ అరెస్టులు. ఇవి ఏవీ నన్ను, నా ప్రజల నుండి వేరుచేయలేవు. ప్రభుత్వ అక్రమాలపై నా పోరాటాన్ని ఆపలేవు. అంతిమంగా గెలిచేది ప్రజాస్వామ్యమే.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


నేను తిరిగొచ్చేలోపు చంద్రబాబు జైల్లో ఉండాలి
అధికారులకు జగన్ చెప్పి వెళ్లారన్న వర్ల
5

ఫైబర్‌గ్రిడ్ ప్రాజెక్ట్ పేరుతో జగన్ ప్రభుత్వం మరో దుష్ప్రచారం: బీదా
5

ఏదో విధంగా చంద్రబాబుని ఇరికించాలని జగన్‌రెడ్డి కుట్రలు: ధూళిపాళ్ల
6


## ప్రజల కోసం.. ఎన్ని అవమానాలైనా భరిద్దాం

- చంద్రబాబు అరెస్ట్‌తో పాటు వివిధ ప్రజా సమస్యలపై మన గొంతు వినిపిద్దాం
- చట్టసభల వేదికపై గళమెత్తే అవకాశం వదులుకోవద్దు
- టీడీఎల్పీ సమావేశంలో లోకేష్ సూచన



అమరావతి: అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని తెదేపా శాసన సభా పక్షం నిర్ణయించింది. పార్టీ అధినేత చంద్రబాబు అరెస్ట్, ఇతర పరిణామాల నేపథ్యంలో ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. లోకేశ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు జూమ్ ద్వారా సమావేశంలో మాట్లాడారు. పోరాటమే అజెండాగా పెట్టుకున్నప్పుడు ప్రజల కోసం ఎన్ని అవమానాలైన భరిద్దామని ఈ సందర్భంగా నారా లోకేశ్ అన్నారు. చంద్రబాబు అరెస్ట్‌తోపాటు వివిధ ప్రజా సమస్యలపై గళమెత్తేందుకు చట్టసభల వేదికగా ఉన్న అవకాశాన్ని వదులుకోకూడదని... సమావేశాలకు హాజరు కావాలని సూచించారు. సభలో చేయాల్సిన పోరాటం సభలో... వీధుల్లో చేయాల్సిన పోరాటం వీధుల్లో చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబు అరెస్ట్ అక్రమమనే విషయాన్ని చట్టసభ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీడీఎల్పీ నిర్ణయించింది. సభలో మాట్లాడే అవకాశం ఇవ్వకుంటే నిరసన ద్వారా అయినా చంద్రబాబు అరెస్ట్‌పై ఉద్యమించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సభలో అవకాశం ఇవ్వకపోతే జగన్ అవినీతి బాగోతాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని నిర్ణయించారు. ఇంకా తదుపరి అరెస్టులు ఉంటాయనే ప్రచారం నేపథ్యంలో అందుకు తగ్గట్టు అసెంబ్లీ లోపలా... వెలుపలా పార్టీ కార్యాచరణ రూపొందించుకోవాలని పయ్యావుల కేశవ్ సూచించారు. కొందరు మంత్రులు మరీ అతిగా ప్రవర్తిస్తున్నారని ఈ సందర్భంగా తెదేపా ఎమ్మెల్యేలు అభిప్రాయపడ్డారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై

# చట్టసభల వేదికపై గళమెత్తుతాం

జగన్ ప్రభుత్వ దుర్మార్గాలు, పాలకుల దోపిడీ సహా ప్రజా సమస్యలపై ఉభయసభల్లో టీడీపీ నిలదీస్తుంది

అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని టీడీపీ నిర్ణయం

టీడీఎల్పీ సమావేశ నిర్ణయాలు వివరించిన నిమ్మల, డోలా, బీటీ నాయుడు

2



చంద్రబాబు అరెస్ట్‌తో

## టీడీపీకి భారీగా లబ్ధి!

- వైసీపీ శ్రేణుల్లో కూడా కలవరం
- సీ ఓటర్ సర్వేలో వెల్లడి

3

అప్పుడేమో అనుమతి తప్పనిసరి..

## ఇప్పుడు మాత్రం అవసరం లేదట!

- యడ్యూరప్పకు ఒకలా .. చంద్రబాబుకు మరోలా!
- 17 ఏ వర్తింపుపై లాయర్ రోహత్గీ వాదనలు

4





2

లోకేష్‌కు జాతీయ నేతల

## సంఘీభావం

1. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి సంఘీభావం తెలుపుతున్న హర్యానా ఉప ముఖ్యమంత్రి దుష్యంత్ చౌతాలా, బీఎస్పీ ఎంపీలు కున్వార్ డ్యానిష్ అలీ, రితేష్ పాండే.
2. మహారాష్ట్ర సీఎం తనయుడు, ఎంపీ శ్రీకాంత్ షిండే, శివసేన ఎంపీ శ్రీరంగ్ అప్పా బార్నే, బీజేడీ ఎంపీ పినాకి మిశ్రా.

చైతన్యరథం

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై

# చట్టసభల వేదికపై గళమెత్తుతాం

అమరావతి: అసెంబ్లీ సమావేశాలకు హాజరై పార్టీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై చట్టసభల వేదికగా గళమెత్తాలని టీడీపీ నిర్ణయించుకుంది. టీడీపీ శాసనసభా పక్ష సమావేశం బుధవారం మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మండలిలో టీడీపీ పక్షనేత యనమల రామకృష్ణుడి ఆధ్వర్యంలో టీడీఎల్పీ సమావేశం జరిగింది. చంద్రబాబు అక్రమ అరెస్ట్, రిమాండ్ తదనంతర పరిణామాలతో ప్రస్తుతం దేశరాజధాని ఢిల్లీలో ఉన్న లోకేష్ జూమ్‌ద్వారా సమావేశంలో పాల్గొని చట్టసభల్లో పార్టీసభ్యులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం సమావేశం వివరాలను టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు మీడియాకు వివరించారు. నాలుగేళ్లుగా వైసీపీ ప్రభుత్వంలో అసెంబ్లీ, శాసనమండలి జరుగుతున్న తీరుపై సమగ్రంగా విశ్లేషించామని, పవిత్రమైన శాసన సభను..లోటస్ పాండ్, వైసీపీ కార్యాలయం మాదిరిగా మార్చేసిన పాలకుల వైఖరిని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ గురువారం నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజల పక్షాన పోరాడాలని,పార్టీ అధినేత చంద్రబాబునాయుడి అక్రమ అరెస్ట్‌పై గళమెత్తాలని నిర్ణయం తీసుకున్నట్లు నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

అసెంబ్లీ సమావేశాల నిర్వహణను ఈ ప్రభుత్వం అపహాస్యంగా మార్చింది. ప్రతిపక్షం ఏదైనా తీర్మానం ఇచ్చినప్పుడు దాన్ని ఆమోదించకపోవడం.. ఒక వేళ ఆమోదించినా టీడీపీ సభ్యులకు దానిపై మాట్లాడే అవకాశమివ్వటం లేదని నిమ్మల చెప్పారు. అధికారపక్షానికి 7, 8 గంటలు సమయమిస్తూ, ప్రతిపక్షానికి మాత్రం కనీసం 10నిమిషాలు కూడా ఇవ్వడం లేదు. ప్రతిపక్షానికి ఇచ్చే అరకొర సమయంలో కూడా టీడీపీ సభ్యులు మాట్లాడుతున్నప్పుడు, మంత్రులు పదేపదే అడ్డుతగులుతున్నారు. ప్రజాగళం అసెంబ్లీలో వినిపించకుండా, ప్రతిపక్ష సభ్యుల్ని అడ్డుకుంటున్న పాలకపక్ష తీరుని నిలువరిస్తూ, గట్టిగా పోరాడాలని నిర్ణయించుకున్నాం. చంద్రబాబునాయుడిపై ఈ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులు, వాటి వెనకున్న కుట్రలను బయట పెట్టి, అసెంబ్లీ సాక్షిగా వాస్తవాలను ప్రజలముందు ఉంచాలని టీడీఎల్పీ ఏకాభిప్రాయానికి వచ్చింది. చంద్రబాబునాయుడిపై పాలకులు పెట్టిన అక్రమ కేసులు ముమ్మాటికీ రాజకీయప్రేరేపితాలేనని ప్రజలకు తెలియచెప్పడంతో పాటు, జగన్‌రెడ్డి ఇసుక దోపిడీ, లిక్కర్ మాఫియా, భూ కుంభకోణాలు, మైనింగ్ దోపిడీతో పాటు, దళితులు, బీసీలు, మైనారిటీలు, ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులు, అఘాయిత్యాలను ప్రజలకు వివరించి, ఈ ప్రభుత్వ దుర్మార్గాలు, దోపిడీని ఎండగట్టాలనే నిర్ణయానికి వచ్చామని నిమ్మల స్పష్టం చేశారు.



### ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనలను గట్టిగా నిలదీస్తాం

38 కేసుల్లో నిందితుడు.. 158 స్టేలు తెచ్చుకున్న జగన్‌రెడ్డి.. నీతి నిజాయితీలకు మారు పేరైన చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపాడు. 38 కేసుల్లో నిందితుడిగా ఉన్నానని జగన్‌రెడ్డే స్వయంగా 2019 అఫిడవిట్లో పేర్కొన్నాడు. దాంతో పాటు, 11 కేసుల్లో ఏ1గా ఉండి, 16 నెలలు జైల్లో ఉండివచ్చిన వ్యక్తి, 10 సంవత్సరాల నుంచి బెయిల్ పై బయట తిరుగుతూ, ప్రతి శుక్రవారం కోర్టులకు హాజరు కాకుండా కుంటి సాకులతో తప్పించుకు తిరుగుతున్నాడు. ఇప్పటివరకు తనపై ఉన్న కేసులకు సంబంధించి 54డిశ్చార్జ్ పిటిషన్లు కోర్టుల్లో వేయించి, 158 స్టేలు తెచ్చుకున్న వ్యక్తి జగన్‌రెడ్డి. నీతినిజాయితీలకు మారుపేరైన చంద్రబాబు నాయుడిపై అక్రమకేసులు పెట్టించి, జైలుకు పంపాడు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 14 ఏళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేసిన చంద్రబాబు సుదీర్ఘ రాజకీయ జీవితంలోని ప్రతి అంశాలన్నీ ప్రజలకు తెలియచేయడానికే టీడీపీ సభ్యులు అసెంబ్లీకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. చంద్రబాబుకు ప్రజల్లో లభిస్తున్న ఆదరణ, ఆయన చేసిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమంపై రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న చర్చను చూసి సహించలేకే జగన్‌రెడ్డి టీడీపీ అధినేతను అన్యాయంగా జైలుకు పంపాడు. ఈ వాస్తవం ప్రజలు కూడా గ్రహించారు. వైసీపీ ప్రభుత్వ దుర్మార్గపు పాలనతో నష్టపోయిన అన్ని వర్గాల ప్రజల సమస్యలను కూడా చట్టసభల్లో ప్రస్తావించాలనే నిర్ణయానికి టీడీపీ వచ్చింది. అసెంబ్లీ జరిగే 5 రోజులు చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలనే డిమాండే ప్రధాన అజెండాగా అధికారపార్టీపై టీడీపీ పోరాడుతుందని నిమ్మల స్పష్టం చేశారు.

### జగన్‌రెడ్డి దోపిడీ, దుర్మార్గాలను ఐమ్యాక్స్‌లో చూపడానికి సిద్ధం: బీటీ నాయుడు

వైసీపీ ప్రభుత్వానికి,అధికారపార్టీ నేతలకు ఛాలెంజ్ చేస్తున్నాం.. మంత్రి జోగిరమేశ్ సవాల్‌ను మేము స్వీకరిస్తున్నామని ఎమ్మెల్సీ బీటీ నాయుడు స్పష్టం చేశారు. మంత్రి 70 ఎమ్ఎమ్‌లో చూపిస్తామన్నాడు.. అలానే మాకు అవకాశమిస్తే జగన్‌రెడ్డి ప్రజలకు చేసిన ద్రోహాన్ని, చేస్తున్న దోపిడీని,బాబాయ్ హత్యకేసులో అబ్బాయి పాత్రను ఐమ్యాక్స్‌లో చూపించడానికి సిద్ధంగాఉన్నాం.. మా సవాల్‌ను మంత్రి స్వీకరిస్తాడా? ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశమిచ్చే ధైర్యం పాలకపక్షానికి ఉందా అని బీటీ నాయుడు సవాల్ చేశారు.

### సంఖ్యాబలంలో తక్కువైనా.. ప్రజాబలంలో మాదే పైచేయి : ఎమ్మెల్యే డోలా

తెలుగుదేశం సభ్యులు అసెంబ్లీకి రావాలి... వస్తే మేము 70ఎమ్ఎమ్‌లో చూపిస్తామని అధికారపార్టీ సభ్యులు అనడం.. పరోక్షంగా టీడీపీ సభ్యుల్ని రావద్దని చెప్పడమేనని ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. సంఖ్యా బలంలో టీడీపీ తక్కువే కావచ్చుగానీ, ప్రజాబలంలో అధికార పార్టీకంటే మాదే పైచేయి.. దళితులు,బీసీలు,మైనారిటీలతో పాటు, మహిళలు,రైతులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ఆయా వర్గాలకు ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి చేసిన అన్యాయాన్ని వాస్తవాలతో సహా ప్రజలకు తెలియచేయాలని నిర్ణయించుకున్నాం.అధికారపార్టీ మైక్ ఇవ్వకపోయినా, పోరాడే విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తేలేదని స్వామి స్పష్టం చేశారు.

---

## విజనరీ లీడర్ బాబు అక్రమ అరెస్టు

# ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చ

- మహారాష్ట్ర సీఎం తనయుడు శ్రీకాంత్ షిండే, బీజేడీ, శివసేన ఎంపీల ఆందోళన
- నారా లోకేష్‌ని కలిసి సంఘీభావం ప్రకటించిన ఎంపీలు



న్యూఢిల్లీ: రాజకీయ కక్ష సాధింపుల కోసం విజనరీ లీడర్ చంద్రబాబుని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చ అని వివిధ పార్టీల ఎంపీలు ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో బుధవారం నారా లోకేష్ ని మహారాష్ట్ర సీఎం తనయుడు, ఎంపీ శ్రీకాంత్ షిండే, శివసేన ఎంపీ శ్రీరంగ్ అప్పా బార్నే, బీజేడీ ఎంపీ పినాకి మిశ్రాలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీకాంత్ షిండే మాట్లాడుతూ తన తండ్రి ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రి అయినప్పుడు నేను ప్రత్యేకంగా హైదరాబాద్ వచ్చి చంద్రబాబుని కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం సలహాలు, ప్రణాళికలు ఆయన నుంచి తీసుకున్నానని వివరించారు. హైదరాబాద్‌ని చంద్రబాబు అభివృద్ధి చేసిన విధానం, ఇతర పాలకులకి రోల్ మోడల్ అని కొనియాడారు. ఇటువంటి విజనరీ లీడర్‌ని రాజకీయ కక్ష సాధింపుల కోసం తప్పుడు కేసులో అక్రమ అరెస్టు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకి మంచిది కాదన్నారు. బీజేడీ ఫ్లోర్ లీడర్ పినాకి మిశ్రా మాట్లాడుతూ తమ సీఎం నవీన్ పట్నాయక్‌తో చంద్రబాబుకి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కేసు తాను ఫాలో అవుతున్నానని, హాస్యాస్పదమైన కేసు అనీ, కనీస ఆధారాలు కూడా లేకుండా గొప్ప నాయకుడిని అక్రమంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# టీడీపీ న్యాయపోరాటానికి జాతీయ పార్టీల మద్దతు

**- నారా లోకేష్‌ని పరామర్శించిన హర్యానా డిప్యూటీ సీఎం, బీఎస్పీ ఎంపీలు**

న్యూఢిల్లీ: తప్పుడు కేసులో అక్రమంగా అరెస్టు అయిన చంద్రబాబు పక్షాన టీడీపీ చేస్తున్న న్యాయపోరాటానికి తమ మద్దతు ఉంటుందని వివిధ జాతీయ పార్టీల నేతలు ప్రకటించారు. ఢిల్లీలో ఉన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని బుధవారం హర్యానా ఉప ముఖ్యమంత్రి దుష్యంత్ చౌతాలా, బీఎస్పీ ఎంపీలు కున్వార్ డ్యానిష్ అలీ, రితేష్ పాండేలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతిమంగా న్యాయమే గెలుస్తుందని, టీడీపీ చేస్తున్న ధర్మ పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా స్కిల్



డెవలప్మెంట్ ప్రాజెక్టుకి సంబంధించి వాస్తవాలతో టీడీపీ రూపొందించిన బుక్‌లెట్‌ని జాతీయ పార్టీ నేతలకి లోకేష్ అందజేశారు.

# స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారానే ఉద్యోగం సాధించా

**చంద్రబాబు అక్రమ అరెస్ట్ దారుణమన్న అనంత యువకుడు**



స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో శిక్షణ పొంది మంచి ఉద్యోగం సంపాదించిన మరో యువకుడు.. చంద్రబాబుకు మద్దతుగా బయటకొచ్చి గళం విప్పాడు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ద్వారా తన లాంటి ఎందరి భవిష్యత్‌కో బంగారు బాటలు వేసిన టీడీపీ అధినేత చంద్రబాబుపై నేడు అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయించటం పట్ల ఆవేదన వ్యక్తం చేశాడు. అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పేరూరు పంచాయతీలోని దుబ్బార్లపల్లి గ్రామ రైతు రంగనాయకులు కుమారుడు పోలూరు మాధవ.. అనంత లక్ష్మి ఇంజనీరింగ్ కాలేజీలో స్కిల్ డెవలప్మెంట్ ట్రెనింగ్ తీసుకొని మంచి ఐటీ రంగంలో సంవత్సరానికి 14లక్షల ప్యాకేజీతో ఉద్యోగం చేస్తున్నాడు.

ఈ ప్యాకేజీ పొందడానికి నారా చంద్రబాబునాయుడు ఆ రోజు చేసిన కృషివల్ల ఏర్పడిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ఎంతో ఉపయోగ పడిందన్నాడు. స్కిల్ డెవలప్మెంట్‌పై రాష్ట్రంలోని వైఎస్ఆర్ ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని ఖండిస్తూ చంద్రబాబుకు మద్దతుగా నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి తాను, తన కుటుంబం సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశాడు.

# రాష్ట్రంలో జగన్ ప్రతీకార రాజకీయం

### భువనేశ్వరిని పరామర్శించిన శైలజానాథ్

రాజమహేంద్రవరం: రాష్ట్రంలో పగ, ప్రతీకారాలు రాజ్యమేలుతున్నాయని, కక్షసాధింపు కోసం ప్రభుత్వం ప్రయివేటు లాయర్లను పెట్టి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తోందని పీసీసీ మాజీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని ఆయన బుధవారం పరామర్శించారు. అనంతరం శైలజానాథ్ మాట్లాడుతూ.. మంత్రులు శాఖాపర అంశాలు మానేసి వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. ప్రజాసమస్యలపై చంద్రబాబు - రాజశేఖర్ రెడ్డిల పోరాటం ఎంతో హుందాగా ఉండేది.

ఇలాంటి కక్షపూరిత రాజకీయాలు మునుపెన్నడూ చూడలేదు. రాష్ట్రంలో పరిపాలన కనిపించట్లేదు. చంద్రబాబు వ్యక్తిత్వం ఎంతో గొప్పది, ఆయన్ని ఇలా అరెస్టు చేసి ఇబ్బంది పెట్టడం బాధాకరం. ఎన్టీఆర్ అభిమానిగా భువనేశ్వరి గారంటే నాకెంతో గౌరవం. ఏనాడు బయటకు రాని ఆమె ఇప్పుడిలా బాధపడుతుండటం ఎంతో కలచివేస్తోంది" అని అన్నారు.

# జగన్ పాలనలో కక్ష సాధింపు రాజకీయాలు

### రాజమండ్రిలో భువనేశ్వరిని కలిసిన ఆదిశేషగిరిరావు

రాజమహేంద్రవరం: టీడీపీ అధినేత చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో అడుగుపెట్టి 10 రోజులు అయింది. మరోవైపు ఆయన జైలుకు వెళ్లినప్పటి నుంచి ఆయన భార్య భువనేశ్వరి, ఇతర కుటుంబ సభ్యులు జైలుకు కిలో మీటర్ దూరంలోని క్యాంపులో బస చేస్తున్నారు. భువనేశ్వరి అక్కడే ఉండి తన భర్తకు కావాల్సి ఆహారాన్ని జైలుకు పంపిస్తున్నారు.

మరోవైపు భువనేశ్వరి, కుటుంబ సభ్యులను బుధవారం సినీ నిర్మాత ఘట్టమనేని ఆదిశేషగిరిరావు కలిసి, వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్‌పై విమర్శలు గుప్పించారు. చంద్రబాబు, రాజశేఖరరెడ్డి ఇద్దరినీ ముఖ్యమంత్రులుగా చూశానని, వారి మధ్య ఇలాంటి కక్ష సాధింపు రాజకీయాలు లేవని చెప్పారు. జగన్ పాలనలోనే ఇలాంటి కక్షపూరిత రాజకీయాలు చూస్తున్నానని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే చంద్రబాబును అరెస్ట్ చేయడం దారుణమని చెప్పారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి, సమాజానికి మంచిది కాదని అన్నారు.

# చంద్రబాబు అరెస్ట్‌తో టీడీపీకి భారీగా లబ్ధి..!

- వైసీపీ శ్రేణుల్లో కూడా కలవరం
- సీ ఓటర్ సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్ట్ చేసి, రిమాండ్ కు పంపించిన వ్యవహారం దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లి 10 రోజులు గడుస్తున్నా ఇంత వరకు ఆయనకు బెయిల్ రాలేదు. మరోవైపు చంద్రబాబు అరెస్ట్ ఏపీ ఎన్నికల్లో ఎలాంటి ప్రభావం చూపబోతోందనే విషయంపై సీ ఓటర్ చేసిన సర్వేలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. 2024లో జరబోతున్న ఎన్నికల్లో చంద్రబాబు అరెస్ట్ టీడీపీకి భారీగా లబ్ధి చేకూర్చబోతోందని సర్వేలో తేలింది. అరెస్ట్ అంశం చంద్రబాబుకు లాభిస్తుందని 56శాతం మంది అభిప్రాయపడ్డారు.

చంద్రబాబు అరెస్ట్ టీడీపీకి ఎంత వరకు లాభిస్తుందనే విషయంపై అన్ని పార్టీల మద్దతుదారులను సీ ఓటర్ సంస్థ సర్వే చేసింది. అరెస్ట్ చంద్రబాబుకు లాభిస్తుందని టీడీపీ మద్దతుదారుల్లో 85 శాతం మంది చెప్పారు. వైసీపీ మద్దతుదారుల్లో కేవలం 36 శాతం మందే చంద్రబాబు జైలుకు వెళ్లడం జగన్ కు లాభిస్తుందని తెలిపారు. 64 శాతం మంది వైసీపీ మద్దతుదారులు చంద్రబాబు అరెస్ట్ టీడీపీకే లాభిస్తుందని అభిప్రాయపడ్డారు.

అరెస్ట్ చంద్రబాబుకే మేలు చేస్తుందని బీజేపీ శ్రేణుల్లో ప్రతి ఐదు మందిలో ముగ్గురు తెలిపారు. సర్వేలో పాల్గొన్నవారిలో మెజారిటీ వ్యక్తులు అరెస్ట్ వల్ల చంద్రబాబుకు సింపతీ భారీగా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. చంద్రబాబుకు సానుభూతి పెరుగుతుందని 56 శాతం మంది తెలిపారు.

చంద్రబాబు అరెస్ట్ తర్వాత ప్రజల్లో వచ్చిన సానుభూతి వల్ల ముఖ్యమంత్రి జగన్ అభద్రతాభావానికి గురవుతున్నారా? అనే ప్రశ్నకు 58 శాతం మంది అవునని చెప్పారు. 30 శాతం మంది అభద్రతా భావంలో లేరని చెప్పగా... 12 శాతం మంది తెలియదు, చెప్పలేమని సమాధానమిచ్చారు.

జగన్ అభద్రతాభావంలో ఉన్నారని 66.7 శాతం మంది బీజేపీ మద్దతుదారులు అభిప్రాయ పడ్డారు. 86.7 శాతం మంది టీడీపీ, 37.5 శాతం మంది కాంగ్రెస్, 55.1 శాతం మంది ఇతర పార్టీల మద్దతుదారులు జగన్ అభద్రతా భావంలో ఉన్నారని చెప్పారు. తమ అధినేత జగన్ అభద్రతకు గురవుతున్నారని 36.3 శాతం మంది వైసీపీ వాళ్లు చెప్పగా... అలాంటిదేమీ లేదని 48.2 శాతం మంది తెలిపారు. 15.5 శాతం మంది వైసీపీ మద్దతుదారులు ఏమీ చెప్పలేమని అన్నారు.

### చంద్రబాబు అరెస్టు చూసాక..

# సామాన్యుడిగా నాకు భయం వేసింది

### తమిళ హీరో విశాల్ వ్యాఖ్య

హైదరాబాద్: ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్ట్ చేసిన తీరు చూసి మన దేశంలో చట్టాలు, న్యాయాలు ఉన్నాయా.. చంద్రబాబు పరిస్థితే అలా ఉంటే ఇక సామాన్యుడి సంగతేమిటనే భయం ప్రతి ఒక్కరికి వచ్చింది. వైసీపీ వాళ్లకూ వస్తోంది. జగన్ రెడ్డి ఫ్యాన్‌ను అని బయటకే చెప్పుకునే తమిళ హీరో విశాల్ రెడ్డి కి కూడా అదే అనిపించింది. హైదరాబాద్‌లో తన కొత్త సినిమా ప్రమోషన్ కోసం వచ్చిన ఆయన చంద్రబాబు అరెస్టుపై స్పందించాలని మీడియా ప్రతినిధులు కోరడంతో మాట్లాడారు. అరెస్టుకు ముందు కొంచెం ఆలోచించి ఉంటే బాగుండేది. అలాంటి వ్యక్తిని అరెస్ట్ చేస్తే మాలాంటి సామాన్యులకు ఒక భయం కలుగుతుంది. పక్కా ఆధారాలతో అరెస్ట్ చేసి ఉంటే బాగుండేది అంటూ విశాల్ కామెంట్ చేశాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. కాగా విశాల్ చిన్నతనం చంద్రబాబు నియోజకవర్గం కుప్పంలోనే సాగింది. గతంలో విశాల్ కుప్పం రాజకీయంలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడని, వైసీపీ నుంచి బరిలోకి దిగి చంద్రబాబు పై పోటీ చేయనున్నాడని ప్రచారం జరిగింది. కానీ ఆయన ఖండించారు. రాజకీయాల్లోకి రావట్లేదన్నారు. పద్నాలుగేళ్లు సీఎంగా చేసిన చంద్రబాబుపై జగన్ రెడ్డి చేసిన దాష్టీకంపై ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. చివరికి సొంత పార్టీ నేతల కూడా సమర్థించడం లేదని సర్వేలు వెల్లడిస్తున్నాయి. టాలీవుడ్ కు చెందిన వారు ఎవరూ మాట్లాడకపోయినా తమిళ హీరోలు మాత్రం చంద్రబాబు అరెస్టు తప్పని చెప్పడానికి వెనుకాడటం లేదు. అన్ని ఆధారాలు పెట్టుకొని ఆయనను అరెస్టు చేసి ఉంటే బాగుండేది. ఎంతో గొప్పవారైన చంద్రబాబునే అలా అరెస్టు చేస్తే, సామాన్యులమైన మా పరిస్థితి ఏంటి, ఆ అరెస్టు చూసాక నాకు భయం వేస్తోందని విశాల్ అన్నాడు. ఈ కేసుకు సంబంధించి నాకు పూర్తి వివరాలు తెలియవు, అదీ కాకుండా నా ఓటు తమిళనాడులో వుంది. కానీ చంద్రబాబు



నాయుడు లాంటి వ్యక్తిని అరెస్టు చేసే ముందు ఆలోచించి ఉండాల్సింది అని మాత్రం చెపుతాను. చంద్రబాబు అడిగే ప్రశ్నలకు అసలు సమాధానాలే చెప్పలేకపోతున్నారు, అటువంటప్పుడు నాలాంటి సామాన్యులకు భయం వేస్తుంది అన్నాడు. అయితే ఎన్ని చేసినా చివరికి న్యాయం గెలుస్తుందనే నమ్మకం నాకుంది అని విశాల్ అన్నాడు.




# చంద్రబాబు కస్టడీపై ముగిసిన వాదనలు.. తీర్పు నేటికి వాయిదా

విజయవాడ: టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును గురువారానికి వాయిదా వేసినట్లు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి తెలిపారు.

చంద్రబాబు అరెస్ట్‌పై ఈ రోజు ఏసీబీ కోర్టు మరోసారి విచారించింది. ఏసీబీ కోర్టు లోపల చంద్రబాబు తరపున సిద్ధార్థ లూథ్రా, సీఐడీ తరపున ఏఏజీ పొన్నవోలు సుధాకరరెడ్డి మధ్య వాదనలు వాడివేడిగా జరిగాయి. చంద్రబాబు తరపున లాయర్ సిద్ధార్థ లూథ్రా ఏసీబీ కోర్టులో వాదనలు వినిపిస్తూ చంద్రబాబు అవినీతి చేసినట్లు ఎక్కడా ఆధారాలు లేవు. అరెస్టు ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా జరిగింది. ఎన్ఎస్‌జీ భద్రత ఉన్న వ్యక్తిని విచారణ పేరుతో ఇబ్బందులు పెట్టారు. ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును కస్టడీకి కోరుతున్నారు. ఇప్పటికే సిట్ ఆఫీసులో సుదీర్ఘంగా విచారించారు. చంద్రబాబుకు పోలీసు కస్టడీ అవసరం లేదు. నాలుగేళ్లుగా ఎవరినీ అరెస్టు చేసినా... నిధులు దుర్వినియోగం పేరే చెబుతున్నారు. చంద్రబాబు అరెస్టు రాజకీయ కుట్రతోనే జరిగింది. ఏసీబీ విచారణలో కొత్త కోణం కోర్టు ముందు పెట్టలేక పోయారు" అని సిద్ధార్థ లూథ్రా తన వాదనలు వినిపించారు.






## ఆరు నెలల్లో జగన్ పతనం ఖాయం:

### అయ్యన్నపాత్రుడు

విజయవాడ: వైసీపీ ప్రభుత్వంపై మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అయ్యన్న పాత్రుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ తనపై 15 కేసులు పెట్టారన్నారు. యువగళం పాదయాత్ర సభలో అర్కే రోజాని రింగులు రాణి అంటే బూతులా అని ప్రశ్నించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ని ఈ ప్రజలే రాజకీయ సమాధి చేస్తారని., ఆరు నెలల్లో జగన్ పతనం ఖాయమని అన్నారు. మన దేశ సంపద దోచుకుంటున్నారని... బ్రిటీష్ వాళ్ళను మనం తరిమికొట్టామని, మరి రాష్ట్రాన్ని దోచుకుంటున్న ఈ జగన్మోహన్ రెడ్డిని ఏం చేయాలని ప్రశ్నించారు. వైజాగ్ ఎయిర్ పోర్టులో తనను అరెస్ట్ చేశారని.. 50 కిలోమీటర్లు తీసుకొచ్చి తరువాత దిగి వెళ్లిపోమన్నారని అయ్యన్న పాత్రుడు అన్నారు. అయితే నేను దిగను మీ ఇష్టం ఎక్కడికైనా తీసుకెళ్లాలని పోలీసులకు చెప్పాను.... పోలీసులు తెల్ల మొహం పెట్టి నోటీస్ చేతుల్లో పెట్టి రోడ్డు మీద నన్ను వదిలేసి వెళ్లారు... అని అన్నారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ఏ ముహూర్తంలో పెట్టేరోగానీ దాన్ని ఎవరు కదపలేరన్నారు. విదేశాల నుంచి టీడీపీకి చాలా మంచి స్పందన వస్తోందన్నారు. రాజశేఖర్ రెడ్డి సమాధి ఉన్న ఇడుపులపాయలోని త్రిబుల్ ఐటీలో కూడా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పెట్టామని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ పెట్టిన ముహూర్తం చాలా గొప్పది. సంక్షోభాలు టీడీపీకి కొత్త కాదు అని అయ్యన్నపాత్రుడు అన్నారు.

## జగన్ జన్మజన్మలకూ బాధపడతారు

### - టీడీపీ నేతలు గోరంట్ల, చినరాజప్ప ధ్వజం

రాజమహేంద్రవరం: అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెదేపా ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. జూమ్ ద్వారా తెదేపా శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న అనంతరం నేతలు మీడియాతో మాట్లాడారు. అక్రమాలేమీ జరగని కేసులో తెదేపా అధినేత చంద్రబాబును అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని.. దీన్ని బట్టి వ్యవస్థల్ని ఎలా మేనేజ్ చేస్తున్నారో అర్థమవుతోందన్నారు. 2004 నుంచి జగన్ చేసిన అక్రమార్జనపై సభలో వాస్తవాలు చెబుతామన్నారు. చేసిన తప్పిదాలకు జగన్ జన్మజన్మలకూ బాధపడతారని వ్యాఖ్యానించారు. సొంత డబ్బా కొట్టుకునేందుకు జగన్ అసెంబ్లీ సమావేశాలు పెట్టారని.. ప్రజల పక్షాన పోరాటంతో పాటు చంద్రబాబు అరెస్ట్ అక్రమమనే ప్రధాన అజెండాతో తాము హాజరవుతున్నట్లు చెప్పారు.

### రెండు రోజుల్లో చంద్రబాబు విడుదల కాకపోతే

## ఆమరణ నిరాహార దీక్ష చేస్తా

### విజయవాడలో సర్వమత ప్రార్థనలు చేపట్టిన జలీల్ ఖాన్



విజయవాడ (చైతన్యరథం): చంద్రబాబు త్వరగా విడుదల అవ్వాలని కోరుకుంటూ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా జలీల్ ఖాన్ మాట్లాడారు. చంద్రబాబు అరెస్ట్ అయిన దగ్గర నుంచి నిరసన దీక్షలు చేస్తూనే ఉన్నాం. రెండు రోజుల్లో చంద్రబాబు విడుదల కాకపోతే నేనూ ఆమరణ నిరాహార దీక్ష చేస్తాను. రాష్ట్రంలోనే కాదు దేశంలోనే మచ్చలేని నాయకుడు చంద్రబాబు. కక్షపూరితంగా కావాలనే చంద్రబాబును అరెస్టు చేసేశారు. జగన్మోహన్ రెడ్డి నువ్వు తలకిందులుగా తపస్సు చేసినా అధికారం రాదు. చంద్రబాబుకే ప్రజలు మద్దతు పలుకుతున్నారు. జగన్మోహన్ రెడ్డి నాలుగు సంవత్సరాల్లో రూ.12 లక్షల కోట్లు అప్పులు చేశారు. ప్రజల మీద కరెంటు, ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెంచేశారు. రాష్ట్రంలో తిరుగుబాటు వస్తుందని వ్యాఖ్యానించారు.

### రాజమహేంద్రవరంలో

## పోలీసుల నిఘా

రాజమహేంద్రవరం: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్, రిమాండ్ అనంతరం ఆయన కుటుంబం రాజమహేంద్రవరంలోనే ఉంటోంది. ఆయన సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి అక్కడే బస చేసి, చంద్రబాబుకు అవసరమైన ఆహారం, మందులు పంపిస్తున్నారు. ఆయన కుమారుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కొద్ది రోజులు అక్కడే ఉన్నప్పటికీ, తరువాత ఢిల్లీ వెళ్లారు. చంద్రబాబు కుటుంబాన్ని పరామర్శించేందుకు పలువురు ప్రముఖులు రాజమహేంద్రవరం వస్తున్నందున పోలీసులు భారీగా నిఘా ఏర్పాటు చేశారు. హోటళ్లు, లాడ్జీల్లో టీడీపీ శ్రేణులు ఉంటే నగరం విడిచి వెళ్లిపోవాలంటూ ఆదేశాలు జారీ చేస్తున్నారు. హోటళ్లు, లాడ్జీల నుంచి బస చేస్తున్న వారి వివరాలు సేకరిస్తున్నారు. యువగళం బృందం, కార్యకర్తలు ఎక్కడ ఉంటున్నారు, వారికి ఎవరు ఆశ్రయం ఇస్తున్నారనే సమాచారంపై పోలీసులుదృష్టి పెట్టారు.

### అప్పుడేమో అనుమతి తప్పనిసరి..

# ఇప్పుడు మాత్రం అవసరం లేదట!

### యడ్యూరప్పకు ఒకలా.. చంద్రబాబుకు మరోలా! ◆ 17 ఏ వర్తింపుపై లాయర్ రోహత్గీ వాదనలు



అమరావతి: స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు అరెస్ట్ విషయంలో 17ఏ సెక్షన్ వర్తించదంటూ ప్రభుత్వం తరపున ప్రముఖ లాయర్ ముకుల్ రోహత్గీ చేసిన వాదనలతో న్యాయనిపుణులు సైతం ఆశ్చర్యపోయారు. ఎందుకంటే ఇదే రోహత్గీ గతంలో కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప కు సంబంధించిన కేసులో మాజీ ముఖ్యమంత్రిపై విచారణలకు 17ఏ సెక్షన్ వర్తిస్తుందని వాదించి అనుకూల ఫలితం సాధించారు.

గతంలో యడ్యూరప్ప అవినీతికి పాల్పడ్డారంటూ ఓ ప్రైవేటు వ్యక్తి లోకాయుక్తలో కేసు వేశారు. దానిపై విచారణకు లోకాయుక్త ఆదేశించింది. ఆ ఆదేశాలు చెల్లవని యడ్యూరప్ప కోర్టుకు వెళ్లారు. ఆ కేసులో యడ్యూరప్ప తరపున ముకుల్ రోహత్గీ వాదించారు. యడ్యూరప్పకు 17ఏ సెక్షన్ వర్తిస్తుందని ఆయనపై విచారణ చేయడానికి వీల్లేదని వాదించారు. సుప్రీంకోర్టు ఆయన వాదనను అంగీకరించింది. యడ్యూరప్పపై విచారణ నిలిపివేసింది. నిజానికి 17ఏ పూర్తిగా చంద్రబాబుకు వర్తిస్తుంది. యడ్యూరప్పపై విచారణకు లోకాయుక్త ఆదేశాలు జారీ చేసింది. కానీ ప్రభుత్వం కాదు. ఇక్కడ 17ఏ పూర్తిగా అధికారంలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలపై తర్వాత వచ్చే ప్రభుత్వాలు కక్ష సాధించకుండా కల్పించిన రక్షణ. ఇక్కడ ప్రభుత్వం కక్ష సాధిస్తోందని, పక్షపాతంగా విచారణ జరిపి అసలు ప్రాజెక్టులో భాగమైన వారిని కనీసం ప్రశ్నించకుండా నేరుగా ముఖ్యమంత్రిని నిందితుడిగా చేశారని స్పష్టమవుతోంది. అంటే ఇదంతా ప్రభుత్వ కక్ష సాధింపులేనని అర్థమవుతోంది. అయినా ఇక్కడ ముకుల్ రోహత్గీ మాత్రం చంద్రబాబుకు 17 ఏ సెక్షన్ వర్తించదని వాదించారు. అందరికీ ఒకే రాజ్యాంగం.. ఒకే చట్టం.. ఒకే న్యాయం . ఈ విషయం ముకుల్ రోహత్గీకి తెలియనిది కాదు. కానీ ఆయన సీనియర్ లాయర్‌గా ఉండి.. సుప్రీంకోర్టులో తాను వాదించి మరీ అనుకూల ఫలితం తెచ్చిన తరహా కేసులో హైకోర్టులో భిన్నమైన వాదనలు వినిపించారు. ఇలా ఓ లాయర్ వ్యవహరించవచ్చా అనేది నైతిక పరమైన విషయం. కానీ ఇలా పరస్పర విరుద్ధమైన భిన్నమైన తీర్పులు వచ్చేలా వాదిస్తే ప్రజల్లో న్యాయవ్యవస్థపై నమ్మకం తగ్గిపోతుందన్న విషయాన్ని ఈ సీనియర్ లాయర్ ఎందుకు గుర్తించలేకపోతున్నారో చాలా మందికి అర్థం కాని విషయంగా మారింది. యడ్యూరప్ప కేసులో రోహత్గీ వినిపించిన వాదనలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## మద్యం ద్వారా వైసీపీ నేతలు డబ్బులు దోచుకుంటున్నారు: పురందేశ్వరి

- పొత్తులపై సమయానుకూలంగా నిర్ణయం ఉంటుందన్న బీజేపీ ఏపీ అధ్యక్షురాలు
- పవన్ వివరించాక అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టీకరణ
- చంద్రబాబు అరెస్ట్ తీరును మొదటి నుంచి ఖండిస్తున్నామని వ్యాఖ్య
- మద్యం ద్వారా వస్తున్న ఆదాయంపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్



విజయవాడ: టీడీపీ, జనసేన పొత్తుపై ఇటీవల పవన్ కల్యాణ్ స్పష్టమైన ప్రకటన చేసిన నేపథ్యంలో బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి మరోసారి పొత్తులపై స్పందించారు. పొత్తులపై సమయాన్ని బట్టినిర్ణయం ఉంటుందన్నారు. టీడీపీతో పొత్తుపై తమ పార్టీ అధిష్ఠానానికి వివరిస్తానని పవన్ చెప్పారన్నారు. పవన్ వివరణను బట్టి జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. పొత్తులపై పార్టీ అధిష్ఠానానిదే తుది నిర్ణయమన్నారు. ఎన్డీయేలో భాగస్వామిగా ఉన్నానని పవన్ చెప్పారని ఆమె గుర్తు చేశారు. బీజేపీ కక్షపూరిత రాజకీయాలకు దూరంగా ఉంటుందన్నారు. చంద్రబాబు అరెస్ట్ తీరును తాము మొదటి నుంచి ప్రశ్నిస్తున్నామన్నారు. ఈ కేసులో సీఐడీ పూర్తిస్థాయిలో విచారణ చేసిందా?లేదా?అనే అనుమానాలు ఉన్నాయన్నారు. ప్రకాశం జిల్లాలో స్కిల్ కార్పొరేషన్ పనితీరును తాము వాకబు చేశామన్నారు.స్కిల్ కేంద్రాలకు పరికరాలు ఇచ్చారన్నారు.

రాష్ట్రంలో మద్యం పేరుతో కుంభకోణం జరుగుతోందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో మద్యం ద్వారా రూ.20వేల కోట్ల ఆదాయం వస్తోందని చెబుతున్నారని, కానీ వాస్తవానికి రూ.56,700 కోట్లు వస్తోందని ఆమె చెప్పారు. మిగిలిన రూ.36,700 కోట్ల సొమ్ము ఎక్కడకు వెళ్తోందని ప్రశ్నించారు. ఈ విషయంలో సీబీఐ విచారణకు ఆదేశిస్తే నిజానిజాలు వెలుగు చూస్తాయన్నారు. మద్యం ద్వారా దోచుకున్న తీరుపై కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. మద్యం ద్వారా వైసీపీ నేతలు డబ్బులు దోచుకుంటున్నారన్నారు.

## గిరిజన సమస్యలపై మాట్లాడితే అక్రమ కేసులు బనాయిస్తారా: ధారు నాయక్



అమరావతి: సమస్యలపై గళం విప్పితే పోలీసులతో ఇళ్లకు నోటీసులు పంపుతామన్నట్లు ప్రభుత్వ పెద్దల వ్యవహరిస్తున్నారని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారునాయక్ విమర్శించారు. రాష్ట్రంలో గిరిజనులకు రక్షణ లేకుండా పోయింది.. ఇది ప్రజాస్వామ్యమా? లేక పులివెందుల స్వామ్యమా అన్నట్లు ఉందని బుధవారం ఒక ప్రకటనలో ధారునాయక్ ఆరోపించారు. ఒక గిరిజనుడిగా గిరిజన సమస్యలపై మాట్లాడితే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నాపై కేసుపెట్టి పోలీసులను పంపడం ఎంతవరకు సబబు? సంక్షేమ పథకాలు కరువై కొండ, గుట్టల్లో కొట్టుమిట్టాడుతున్న గిరిజనుల సమస్యలపై మాట్లాడే హక్కు మాకు లేదా? వైసీపీ ప్రభుత్వం గిరిజనులకు సంబంధించిన 16 సంక్షేమ పథకాలను రద్దు చేస్తే మేం ప్రశ్నించకూడదా? బాధ్యయుతమైన ఉపముఖ్యమంత్రి పదవిలో ఉన్న పీడిక రాజన్నదొర అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పోలీసులను పంపడం ఏంటి. రాష్ట్రంలో గిరిజనులపై రోజుకొక దాడి జరుగతోంది. గిరిజనుల మాన, ప్రాణాలకు విలువ లేకుండా పోయింది. వైసీపీ ప్రభుత్వం గిరిజనులపై అక్రమంగా, అన్యాయంగా మోపుతున్న కేసులపై జాతీయ ఎస్టీ కమీషన్‌లో పిర్యాదు చేస్తాం. పోలీసులను పంపి అరెస్టులు చేస్తామంటే గిరిజన సమస్యల గురించి మాట్లాడటం మానేయాలా? రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు ఈ రాష్ట్రంలో గిరిజనులకు వర్తించవా? సమాజంలో వేలాది సంవత్సరాల నుంచి సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన గిరిపుత్రులు ఇంకా వెనకబడే ఉండాలా అని ధారునాయక్ ప్రశ్నించారు.

## చిన్నారి లక్షితపై దాడి చేసిన ప్రాంతంలోనే బోనులో చిక్కిన మరో చిరుత

తిరుమల: తిరుమల నడకదారిలో ఏర్పాటు చేసిన బోనులో మరో చిరుత చిక్కింది. గత వారం రోజులుగా చిరుత సంచారాన్ని అధికారులు గుర్తించారు. ఇటీవల చిన్నారి లక్షితపై దాడి చేసిన ప్రాంతంలోనే బుధవారం ఈ చిరుత సైతం చిక్కడం గమనార్హం. ఇప్పటికే ఆరు చిరుతలు బోనులో చిక్కగా, ఇది ఏడవది. అయితే లక్షితపై దాడి చేసిన చిరుతని గుర్తించడంలో ఉత్కంఠ కొనసాగుతోంది. లక్షితపై దాడి చెయ్యలేదని నిర్ధారణ కావడంతో ఇప్పటికే రెండు చిరుతలను అటవీప్రాంతంలో వదిలేశారు. మరో రెండు చిరుతల డీఎన్ఏ రిపోర్ట్‌లు రావాల్సి ఉండటంతో.. చిరుతల్ని ఎస్వీ జూలో క్వారంటైన్‌లో ఉంచారు. బుధవారం చిక్కిన చిరుత నమూనాని సైతం అధికారులు ల్యాబ్‌కి పంపనున్నారు. కాగా,. అలిపిరి కాలిబాట మార్గంలో ఆపరేషన్ చిరుత ఇంకా కొనసాగుతూనే ఉంది.

జూన్ 22వ తేదీన 7వ మైల్ వద్ద కౌశిక్ అనే బాలుడిపై దాడి తరువాత చిరుతలను అటవీ అధికారులు బంధిస్తూ వస్తున్నారు. తాజాగా నరసింహ స్వామి ఆలయానికి సమీపంలో ఏర్పాటు చేసిన బోన్‌లో మరో చిరుత చిక్కడంతో ఇప్పటి వరకూ చిక్కిన చిరుత సంఖ్య 7కు చేరుకుంది. దాదాపు ఇప్పటి వరకూ చిక్కిన చిరుతలన్నీ 7వ మైల్ వద్దనే చిక్కడం గమనార్హం.

# నేను తిరిగొచ్చేలోపు చంద్రబాబు జైల్లో ఉండాలి

**- జగన్ లండన్ వెళ్లే ముందు అధికారులతో చెప్పి వెళ్లారన్న వర్ల -**

- చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో ఆయన చేసిన అభివృద్ధి బయటకు వస్తోందిత
- అవినీతి సామ్రాట్ జగన్‌కు ప్రజలు ఇక వీడ్కోలు పలకాలి

అమరావతి చైతన్యరథం: జగన్ లండన్ వెళ్లే ముందు.. మీరేం చేస్తారో నాకు తెలియదు, నేను తిరిగొచ్చేలోపు చంద్రబాబు జైల్లో ఉండాలి.. అని అధికారులతో చెప్పిన మాట నిజం కాదా అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ప్రశ్నించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో వర్ల రామయ్య మాటాడుతూ జగన్ చెప్పినట్లే అధికారులు చేశారు. ఏ నేరం చేయక పోయినా నిరాధార కేసును చంద్రబాబునాయుడుపై మోపి, తప్పుడు సాక్ష్యాలు సృష్టించి జైల్లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక జగన్‌లో ఫ్రస్టేషన్ అధికమై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టడం చాలా అన్యాయం. చంద్రబాబును అక్రమ కేసులో అరెస్టు చేసి జైల్లో పెట్టినందుకు అనేకమంది బాధపడుతున్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసి జగన్ తాత్కాలిక ఉపశమనాన్ని పొందారు, వినాశకాలే విపరీత బుద్ధి: అంటే బహుశ ఇదే కాబోలు. తాను 16 నెలలు జైల్లో ఉంటే చంద్రబాబును 16 రోజులైనా సెంట్రల్ జైల్లో ఉంచాలన్నదే జగన్ ధ్యేయమని వర్ల విమర్శించారు.

### లండన్ నుంచి గన్నవరం రాగానే భూమిని ముద్దాడిన విషయం వాస్తవం కాదా?

చంద్రబాబును జైల్లో పెట్టాలన్న లక్ష్యం నెరవేరుతుండడంతో లండన్ నుంచి వచ్చాక గన్నవరంలో విమానం దిగి భూమిని ముద్దు పెట్టుకున్నది నిజం కాదా సీఎం గారూ.. చంద్రబాబును అరెస్టు చేసినవారిని కౌగిలించుకొని నోట్లో స్వీట్లు కుక్కడం చూస్తుంటే జగన్ కు చంద్రబాబుపై ఎంత ద్వేషం ఉందో తెలుస్తోంది. జగన్ అరెస్టు అయినప్పుడు జగన్ చెడు గురించి ప్రజలు పుంఖాను పుంఖానులుగా చెప్పుకున్నారు..చంద్రబాబు అరెస్టు అయితే, సైబరాబాద్ కట్టించింది చంద్రబాబే, హైటెక్ సిటీ కట్టించింది ఈయనే, మెరుగైన రోడ్లు నిర్మించింది కూడా చంద్రబాబే అని గొప్పగా చెప్పుకుంటున్నారు. మీ మహిళా మంత్రి విడదల రజని కూడా చంద్రబాబు నాటిన మొక్కను నేను.. పెరిగి పెద్ద మీముందుకొచ్చానని జగన్ తో చెప్పింది నిజం కాదా?. మీ కేబినెట్ లో ఒక వెకిలి మహిళా మంత్రి చంద్రబాబును అరెస్టు చేస్తే, పర పురుషుల నోట్లో స్వీట్లు కుక్కుతూ పైశాచిక ఆనందం పొందింది నిజం కాదా?. ప్రజలు మిమ్మల్ని ఈసడించుకుంటున్నా, తప్పు పడుతున్నా మీలో మార్పు రావడంలేదు. ఒక క్రమపద్ధతిలో జీవితాన్ని సాగించే చంద్రబాబు జీవితాన్ని మీ కక్షా, కార్పణ్యాలకు అతలాకుతలం చేశారు. చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన మొదలు పెట్టినప్పటినుంచి జగన్, వైసీపీ నాయకులకు నిద్ర కరువైంది. అందుకే ఈ పన్నాగం పన్నారు. చంద్రబాబు 10 రోజులుగా సెంట్రల్ జైల్లో ఒంటరిగా, భయంగా కాలం గడుపతూ, రాష్ట్రం ఏమైపోతోందని ఆలోచిస్తుంటే, జగన్ రాక్షసానందం పొందుతున్నారని వర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.



### చంద్రబాబును అరెస్టు చేస్తే ఆయన చేసిన అభివృద్ధి బయట పడుతోంది

ఎవరైనా అవినీతిపరుడిని అరెస్టు చేస్తే ఆయన చేసిన అవినీతి బయట పడుతుంది, కాని చంద్రబాబునాయుడును అరెస్టు చేస్తే ఆయన చేసిన అభివృద్ధి బయట పడుతోంది. చంద్రబాబునాయుడు పై జగన్‌కు ఎంత కక్ష, కార్పణ్యం, పగ, ద్వేషాలున్నాయో ప్రస్తుతం బహిర్గమయ్యాయి. చంద్రబాబును జైల్లో పెట్టడంతో జగన్ వినాశకారే విపరీత బుద్ధి అన్నది నిజమవబోతోంది. చంద్రబాబు నాటిన మొక్కను నేను, నా తల్లిదండ్రులను చంద్రబాబు చలువ వల్ల చక్కగా పెంచుకోగలుగుతున్నామ అంటున్నారు కొందరు యువ మేధావులు. చంద్రబాబు స్కిల్ డెవలప్ మెంట్‌లో డబ్బులు తీసుకునే వ్యక్తి కాదు, ఇదంతా చంద్రబాబును ఇరికించడానికి పన్నిన కుట్ర అని ప్రజలందరూ అర్థం చేసుకున్నారు. ఈ విషయాన్ని ఎందరో చెప్పుకుంటున్నారు. బాగుపడ్డ ఇంజనీర్లెందరో చంద్రబాబును వేనోళ్ల కొనియాడుతున్నారు. చంద్రబాబు అరెస్టుపై చీమల దండులా జనం రోడ్డుపైకి వచ్చి అడుగుతుంటే.. జగన్ కు మనసు చివుక్కు మనడంలేదా అని వర్ల ప్రశ్నించారు.

రాష్ట్రంలో జగన్ అదేశాలను పాటించే ఒక టీం తయారైంది. వారు జగన్ ఆదేశాలను తూ.చ తప్పక పాటిస్తున్నారు. చంద్రబాబు అరెస్టుతో జగన్ అవినీతిని కప్పిపుచ్చుకోలేరు. జగన్ 43 వేల కోట్ల రూపాయలు కొట్టేశారని సీబీఐ చెప్పింది. జగన్ పై సీబీఐ కోర్టులో 11 కేసులు నడుస్తున్నాయి. ప్రతి శుక్రవారం కోర్టు మెట్లెక్కాలి కదా? ఇంతటి అవినీతి చరిత్ర కలిగిన జగన్.. చంద్రబాబుపై కేసు పెట్టడం, అరెస్టు చేయడం బాధాకరం. ఓడిపోతానని తెలిసే జగన్ ఇలా వ్యవహరిస్తున్నాడు. తిట్టినవారు, తప్పు బట్టినవారందరిని జైల్లో వేయించాలనేదే జగన్ ఉద్దేశమని వర్ల మండిపడ్డారు.

### హంస పాలు, నీళ్లు వేరు చేసినట్లు ప్రజలు నీతిని, అవినీతిని వేరుచేయాలి

హంస ఏ విధంగా పాలను, నీళ్లను వేరుచేస్తుందో అలాగే ప్రజలు కూడా నీతిని, అవినీతిని వేరు చేయాలి, జగన్ కు బుద్ధి చెప్పాలి. రాష్ట్రాన్ని ఎవరి చేతుల్లో పెట్టాలో, ఎవరు పరిపాలంచాలో నిర్ణయించేది ప్రజలే. కావున మీరే న్యాయ నిర్ణేతలవ్వాలి, న్యాయాన్ని కాపాడాలి. జగన్ లాంటి అవినీతి సామ్రాట్ కు వీడ్కోలు పలికి, చంద్రబాబును స్వాగతించాలని వర్ల రామయ్య హితవు పలికారు.

# ఫైబర్‌గ్రిడ్ ప్రాజెక్ట్ పేరుతో జగన్ ప్రభుత్వం మరో దుష్ప్రచారం: బీదా రవిచంద్ర

- అత్యంత తక్కువ ఖర్చుతో దేశానికే ఆదర్శంగా నిలిచిన ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందనడం మూర్ఖత్వం
- అవినీతిపరుడైన జగన్‌కు అన్నింట్లోనూ అదే కనిపించటంలో వింతేముంది?
- ఈ ప్రాజెక్ట్‌ను మధ్యప్రదేశ్, కేరళ ప్రభుత్వాలు ప్రశంసించాయి
- వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న గౌతమ్ రెడ్డి కూడా అత్యుత్తమ విధానం అని అసెంబ్లీలోనే ప్రకటించలేదా?
- జగన్ రెడ్డి ప్రభుత్వానికి నాలుగున్నరేళ్లలో దాదాపు రూ.560 కోట్ల వరకు ఆదాయం అందించిన ప్రాజెక్ట్ అవినీతిమయమా?



అమరావతి చైతన్యరథం: ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పేరుతో జగన్ ప్రభుత్వం మరో దుష్ప్రచారానికి తెర లేపిందని టీడీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర విమర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కొండను తవ్వి తొండను కూడా పట్టలేకపోయిన జగన్ ప్రభుత్వం, ఇప్పుడు ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పేరుతో మరో అక్రమ కేసును ముందుకు తెస్తోందని మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో రవిచంద్ర మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఫైబర్ గ్రిడ్ పేరుతో కొత్తనాటకానికి తెరలేపిందన్నారు. తాను అవినీతి పరుడు కాబట్టి, తాను జైలుకెళ్లాడు కాబట్టి, టీడీపీ వాళ్లు కూడా జైలుకెళ్లాలి.. అన్నదే జగన్ రెడ్డి దుష్ట ఆలోచన. ఫైబర్ గ్రిడ్‌పై వైసీపీ ప్రభుత్వం కొత్త దుష్ప్రచారం మొదలుపెట్టింది. ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ ను తీసుకొచ్చినప్పుడు చంద్రబాబునాయుడు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచే వినూత్నమైన కాస్ట్ ఎఫెక్టివ్ మోడల్‌ను తీసుకొచ్చారని, బీజేపీ అధికారంలో ఉన్న మధ్యప్రదేశ్, కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రాలు కొనియాడాయి. ఏపీ ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో ఇంటర్నెట్, కేబుల్ కనెక్షన్, ల్యాండ్ ఫోన్ సౌకర్యం కల్పించడం గొప్ప ఆలోచన అని ప్రశంసించాయి. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రైస్ వాటర్ కూపర్స్ సంస్థ రూ.3,700 కోట్లతో ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు రిపోర్టులు సమర్పిస్తే, తన దూరదృష్టి, వినూత్న ఆలోచనతో చంద్రబాబునాయుడు అన్నిరంగాల నిపుణులతో మాట్లాడి, ఆ ప్రాజెక్ట్‌ను తక్కువ ఖర్చుతో రాష్ట్రంలో అమలుచేశారు. రూ.3,700 కోట్లకు నివేదిక ఇచ్చిన సంస్థతోనే రూ.333 కోట్లతో చంద్రబాబునాయుడు ప్రాజెక్ట్ ను రాష్ట్రంలో అమలు చేయించారని రవిచంద్ర వివరించారు.

### అవినీతి జరిగితే ఇవన్నీ ఎలా ఏర్పాటయ్యాయి?

రూ.321 కోట్లకు ఫైబర్ గ్రిడ్ టెండర్లు పిలిస్తే, రూ.291కోట్లతో ప్రాజెక్ట్‌ను ఆమోదించారు. దాంతో రూ.30కోట్లు నాటి రాష్ట్రప్రభుత్వానికి ఆదా అయ్యాయి. ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌లో భాగంగా రాష్ట్రంలో 24వేల కిలోమీటర్లు కేబుల్ లైన్లు వేశారు. విశాఖ పట్నంలో నెట్ వర్క్ ఆపరేషన్ కేంద్రాన్ని కేవలం 6 నెలల్లోనే ప్రారంభించారు. 13జిల్లా కేంద్రాల్లోని 2,445 పీవోపీలతో 5,300 గ్రామాలు, 658 మండలాల్లో 13,514 సర్వైవ్‌లెన్స్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మొత్తం ఏర్పాటు చేయాలనుకున్న కెమెరాలు 14,770. రాష్ట్రంలో 2019 నాటికి సుమారు 10లక్షల కనెక్షన్లు ఇచ్చారు. ఇదంతా క్షేత్రస్థాయిలో జరిగిన వాస్తవం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక మంత్రిగా ఉన్న మేకపాటి గౌతమ్ రెడ్డి జూలై 30, 2019న అసెంబ్లీలో మాట్లాడుతూ, ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ బెస్ట్ మోడల్ అని ప్రకటించారు. 8.70 లక్షల కనెక్షన్లతో ఆదాయం వస్తోందని, రెండోదశలో పెద్దఎత్తున ప్రజలకు మేలు కలిగేలా ప్రాజెక్ట్ అమలుచేయబోతున్నట్లు స్వయంగా ఆయనే చెప్పారు. అలాంటి ప్రాజెక్ట్ పై ఈ ప్రభుత్వం రెండేళ్లుగా పసలేని అవినీతి ఆరోపణలు చేస్తోందని రవిచంద్ర విమర్శించారు.

### రూ.291 కోట్లతో ఆమోదం పొందిన ప్రాజెక్ట్‌లో వందలకోట్ల అవినీతా?

ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ టెండర్లు పిలిచింది రూ.321 కోట్లకు అయితే, రూ.291 కోట్లకు ఆమోదం పొందింది. దానిలో మొత్తం జరిగిన చెల్లింపులు రూ.281కోట్లు అయితే ఈ ప్రభుత్వం వందలకోట్ల అవినీతి జరిగిందని చెప్పడం దుష్ప్రచారం కాక మరేమిటి? ప్రాజెక్ట్ అమలు కాకపోతే రాష్ట్రంలో దాదాపు 10లక్షల కనెక్షన్లు ఎలా ఏర్పాటు అయ్యాయి? ఇప్పటికీ నెలకు ప్రభుత్వానికి రూ.12కోట్ల వరకు ఆదాయం వస్తోంది నిజం కాదా? దాదాపు నాలుగున్నరేళ్లుగా వస్తున్న ఆదాయాన్ని ఈ ప్రభుత్వం అనుభవిస్తున్నది నిజంకాదా? చంద్రబాబు నాయుడు ప్రాజెక్ట్ అమలు చేయకుండానే వైసీపీ ప్రభుత్వానికి ఆదాయం వస్తోందా? టీడీపీ ప్రభుత్వం ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ అమలు కోసం కేవలం రూ.280 కోట్లు ఖర్చుపెడితే, సంవత్సరానికి రూ.140కోట్లకు పైగా వైసీపీ ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. నాలుగేళ్లలో దాదాపు జగన్ ప్రభుత్వానికి దాదాపు రూ.560 కోట్ల వరకు ఆదాయం వచ్చింది. ఇంతకంటే బెస్ట్ మోడల్ ఇంకెక్కడైనా ఉందని ఈప్రభుత్వం నిరూపించగలదా? ఫైబర్‌గ్రిడ్ ప్రాజెక్ట్ అమలుకి సంబంధించి కాంట్రాక్ట్ సంస్థలకు ఈ ప్రభుత్వం ఇంకా బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఇంత గొప్ప ప్రాజెక్ట్ లో పెద్దఎత్తున అవినీతి జరిగిందా అని రవిచంద్ర ప్రశ్నించారు.

ప్రాజెక్ట్ అమల్లో భాగంగా నాటి ప్రభుత్వం సిస్కో ఆల్టిస్ సంస్థల నుంచి పరికరాలు తీసుకొచ్చింది నిజం కాదా? సిస్కో , పోర్చుగీస్ ప్రభుత్వ సంస్థ అయిన ఆల్టిస్ కు రూ.117 కోట్లు చెల్లించింది నిజంకాదా? రూపాయి ఖర్చుపెట్టకుండా 24వేల కిలోమీటర్లు కేబుల్ వేయడం సాధ్యమవుతుందా? ఈ ప్రభుత్వం టెరాసాఫ్ట్ సంస్థపై అభియోగాలు మోపితే, సదరు సంస్థ యాజమాన్యం మొత్తం అకౌంట్స్ వివరాలు బయటపెట్టింది. ఆ సంస్థ ఎవరి నుంచి ఏమేం వస్తువులు కొన్నదో, ఎవరితో కలిసి పనిచేసి, వారికి ఎంతెంత చెల్లించింది.. మొత్తం వివరాలను ప్రభుత్వం ముందు ఉంచినా ఇంకా చంద్రబాబు, లోకేశ్ లపై ఆధారాల్లేని ఆరోపణలు చేయడం ఏమిటి? పేద, మధ్య తరగతి ప్రజలకోసం బెస్ట్ మోడల్ తీసుకురావడమే చంద్రబాబు, టీడీపీ ప్రభుత్వం చేసిన తప్పా? కేవలం తప్పుడు ఆరోపణలతో కేసులు పెట్టి వేధించాలనే తాపత్రయం తప్ప, ఎక్కడైనా ప్రభుత్వం తప్పు జరిగిందని చెప్పే ఆధారాలు బయపెట్టిందా? ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌పై గతంలో నిరాధార ఆరోపణలు చేసిన మద్దిశెట్టి వేణుగోపాల్ (ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యే) ఎమ్మెల్యే అయ్యాక సైలెంట్ అయ్యాడు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆయన ఎందుకు కోర్టుకు వెళ్లలేదు? వేమూరి హరి ప్రసాద్ క్రిమినల్ అంటున్నారు.. ఈవీఎమ్ ట్యాంపరింగ్‌పై ఆయన ప్రజంటేషన్ ఇస్తే అది నేరమా? గతంలో ఈవీఎమ్‌లపై ప్రముఖులు ఆరోపణలు చేయలేదా?" అని బీదా రవిచంద్ర ప్రశ్నించారు.

# ఏదో విధంగా చంద్రబాబుని ఇరికించాలని జగన్ రెడ్డి కుట్రలు: ధూళిపాళ్ల

- ప్రభుత్వ దుష్ట ఆలోచన, కుట్ర రాజకీయం తప్ప ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌పై ఆరోపణలన్నీ నిరాధారాలే
- గతంలో సీబీఐ విచారణకు డిమాండ్ చేసిన జగన్ సర్కార్, సీఐడీ విచారణతో ఎందుకు సరిపెట్టింది?
- చెప్పుచేతల్లో ఉండే సీఐడీతో తప్పుడు ఆరోపణలు చేయించి, నమ్మించాలన్న కుట్రకోణం ఇక్కడే బహిర్గతమైంది
- అవినీతి ఆరోపణలు తప్ప ఆధారాల్లేని ప్రాజెక్ట్‌లో దోషులుగా చూపే కుటిలయత్నాలు



అమరావతి చైతన్యరథం: గతంలో ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పై సీబీఐ విచారణకు డిమాండ్ చేసి, ఇప్పుడు సీఐడీ విచారణతో సరిపెట్టి తప్పుడు ఆరోపణలు చేయడం పాలకుల కుట్రకోణంలో భాగం కాదా అని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ మ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరి లోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో అవినీతి స్కిల్ మాస్టర్‌గా జగన్ రెడ్డి పేరు పొందాడని విమర్శించారు. నాడు తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేలకోట్లు దోచేసిన జగన్ రెడ్డి... నేడు తన అధికారంతో లక్షల కోట్లు కాజేశాడు. ఇసుక, మద్యం, మైనింగ్, పేదలకు ఇళ్లపట్టాలు.. భూకబ్జాలతో అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నాడు. వైసీపీ ప్రభుత్వం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. వచ్చే ఎన్నికల్లో తనను, తన ప్రభుత్వాన్ని ప్రజలు రాష్ట్రం నుంచి తరిమి కొట్టడానికి సిద్ధమయ్యారన్న అక్కసుతోనే జగన్ రెడ్డి రోజుకో నిరాధార ఆరోపణను తెరపైకి తెస్తున్నాడు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌లో అవినీతి అని చెప్పిచెప్పి చివరకు ఏమీ తేల్చలేక చతికిలపడ్డారు. ఇప్పుడు అదే కోవలో ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ ను జగన్ సర్కార్ తెరపైకి తీసుకురావడం దుష్ట రాజకీయ క్రీడలో భాగమేనని ధూళిపాళ్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

**నచ్చిన వారికి అప్పగించి ప్రజల సొమ్ము జగన్ రెడ్డి దోచిపెడుతున్నాడు**

రాష్ట్రంలోని ప్రతి పేదకుటుంబానికి అతి తక్కువ ఖర్చుతో ఇంటర్నెట్, కేబుల్ కనెక్షన్, టెలిఫోన్ సౌకర్యం అందించాలన్న సదుద్దేశంతో గతంలో టీడీపీ ప్రభుత్వం ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ తీసుకొచ్చింది. తక్కువ ఖర్చుతో ఇంటింటికీ వినోదం అందించడమే చంద్రబాబు చేసిన తప్పా? గ్రామాలు, మండలాలు అనుసంధానిస్తూ 24 వేల కిలోమీటర్ల కేబుల్ లైన్ వేసి, ప్రతి కుటుంబానికి నెలకు రూ.149లతో కనెక్షన్ ఇవ్వడం దోపిడీ చేయడమా? అనాడు చంద్రబాబు నెలకు రూ.149లకు ఇచ్చిన కనెక్షన్, వైసీపీ ప్రభుత్వంలో రూ.349 లు ఎలా అయ్యింది? పెంచిన రూ.200లు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి? తన అనుయాయులకు ప్రజల సొమ్ము పంచిపెట్టడానికే జగన్ రెడ్డి కేబుల్ కనెక్షన్ ధరను రూ.200లు పెంచింది నిజంకాదా? తనకు నచ్చినవారికి ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ కాంట్రాక్టులు అప్పగించి జగన్ రెడ్డి దోపిడీ చేస్తున్నది నిజం కాదా అని నరేంద్ర ప్రశ్నించారు.

**నాడు సీబీఐ విచారణ కావాలన్నవారు..నేడు సీఐడీ విచారణతో సరిపెట్టడం కుట్రలో భాగమే**

గతంలో ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌పై అవినీతి ఆరోపణలు చేసిన వైసీపీ ప్రభుత్వం నాడు సీబీఐ విచారణకు డిమాండ్ చేసింది. సీబీఐ విచారణ జరపాలని మంత్రుల సబ్ కమిటీ, లోక్‌సభలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి డిమాండ్ చేశారు. అప్పుడు సీబీఐ విచారణ కోరిన వారు.. ఇప్పుడు సీఐడీ విచారణతో ఎందుకు సరిపెట్టారు? తమ చెప్పుచేతుల్లోని సీఐడీతో తప్పుడు ఆరోపణలు చేయించి, ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేయాలని చూస్తున్న పాలకుల కుట్రకోణం ఇక్కడే బహిర్గతమైంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎలాగైతే అజయ్ కుమార్ రెడ్డితో లేఖ రాయించి, చంద్రబాబుని ముద్దాయిగా చూపారో, అదే విధంగా ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ లో కూడా దాని ఛైర్మన్‌గా ఉన్న గౌతమ్ రెడ్డితో తప్పుడు ఆరోపణలు చేయించారు. గౌతమ్ రెడ్డి.. ఎండీకి లేఖరాయడం... ఆ లేఖను సదరు ఎండీ.. ఎనర్జీ సెక్రటరీకి పంపడం..దానిపై సీఐడీ విచారణ జరపడం మొత్తం వైసీపీ ప్రభుత్వ కుట్ర పూరిత ఆలోచనా విధానంలో భాగమే. ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ కు ఎక్స్ పీరియన్స్ సర్టిఫికెట్ ఇచ్చిన టెరాసాఫ్ట్ సంస్థను వైసీపీ ప్రభుత్వం బెదిరించి, తాము ఎలాంటి సర్టిఫికేషన్ ఇవ్వలేదని చెప్పించారు. ఆ సంస్థ తరుపున ఆ విధంగా చెప్పిన గౌరీశంకర్ అనే వ్యక్తిని ఈ ప్రభుత్వం ఏపీ ఫైబర్ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా నియమించింది. గౌరీశంకర్‌ను ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించడం వెనకున్న ప్రధానోద్దేశం అతని సాక్ష్యం ప్రభుత్వానికి అవసరం కాబట్టే. ఎందరో ఐ.ఏ.ఎస్ అధికారుల పర్యవేక్షణలో ఉన్న ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ ఆపరేషన్స్ నిర్వహణకు గౌరీశంకర్‌ను ఎలా నియమిస్తారని ప్రశ్నించగానే అతన్ని తొలగించారు. పదోతరగతి చదవని వ్యక్తిని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎందుకు నియమించారు.. ఎందుకు తొలగించారంటే కేవలం ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌లో చంద్రబాబు అవినీతి చేశారని అతనితో చెప్పించడానికేనని నరేంద్ర వివరించారు.

**అధికారుల మెడపై కత్తిపెట్టి మరీ తప్పుడు వాంగ్మూలం తీసుకున్నారు**

ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ అమలు, మానిటరింగ్, ఇంప్లిమెంటేషన్లో హైపవర్ కమిటీ, టెక్నికల్ అవాల్యుయేషన్ కమిటీ సహా మొత్తం 6కమిటీలు కీలకంగా వ్యవహరించాయి. ప్రాజెక్ట్ లో అవినీతి జరిగినట్టు చెప్పాలని ఒత్తిడి చేయడంతోపాటు, నాడు హైపవర్ కమిటీలో కీలకంగా ఉన్న ఐఏఎస్ అధికారుల మెడపై కత్తిపెట్టి మరీ ఈ ప్రభుత్వం చెప్పించింది. అధికారుల వాంగ్మూలాలు బయటకొచ్చిననాడు.. సదరు అధికారులెవరో తెలుస్తుంది. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నాడు కాబట్టే, కొందరు అధికారులు ఆయన చెప్పిందానికి తలాడిస్తూ, తమను తామే తప్పుడు వ్యక్తులుగా చిత్రీకరించుకోవడానికి ఇష్టప డుతున్నారని నరేంద్ర తప్పుబట్టారు.

**అవినీతి ఆరోపణలు తప్ప ఆధారాల్లేని ప్రాజెక్ట్ లో దోషులుగా చూపే ప్రయత్నం**

దేశానికి ఆదర్శంగా నిలిచిన ప్రాజెక్ట్.. రాష్ట్రంలో అతి తక్కువ ఖర్చుతో అమలుచేసిన ప్రాజెక్ట్.. ఈ ప్రభుత్వానికి అవినీతి ప్రాజెక్ట్‌గా కనిపించడం శోచనీయం. ప్రాజెక్ట్ అమలుకు అతి తక్కువ మొత్తానికి టెండర్ వేసిన వ్యక్తికి అప్పగిస్తే అది కూడా తప్పు అంటున్నారు. ఏదో ఒక దానిలో చంద్రబాబుని ముద్దాయిని చేయాలన్న ప్రభుత్వ దుష్ట ఆలోచన, కుట్ర రాజకీయం తప్ప ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పై చేస్తున్న ఆరోపణలన్నీ నిరాధారాలే. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందని చెప్పి, 20 నెలలుగా విచారించిన జగన్ సర్కార్, సీఐడీ చివరకు ఒక రూపాయి చంద్రబాబుకు వచ్చిందని నిరూపించ గలిగిందా? అదే విధంగా ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ లో పనిచేసిన సంస్థలు, వ్యక్తులు.. వారు నాటి ప్రభుత్వంతో చేసిన ట్రాన్సాక్షన్లకు సంబంధించిన వ్యవహారాలన్నీ నెలల తరబడి పరిశీలించినా ఈ ప్రభుత్వంలోని దర్యాప్తు సంస్థలు ఏమీ తేల్చలేకపోయాయి. కేవలం ఆరోపణలు తప్ప ఆధారాలు లేని ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేశ్ లను ముద్దాయిలుగా చూపే ప్రయత్నం చేస్తున్నారు. తెలుగుదేశం అధినేత సహా ఇతర నేతలపై తప్పుడు కేసులుపెట్టి, పార్టీని లేకుండా చేయాలని జగన్ రెడ్డి ఆరాటపడుతున్నాడు. గతంలో రాజశేఖర్ రెడ్డి కూడా 110 మంది టీడీపీ కార్యకర్తల్ని దారుణంగా చంపించాడు. వేలాది మంది కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టించాడు. అనాడు ఆయన అన్నిచేసినా టీడీపీ మరలా ఉప్పెనలా విరుచుకుపడి అధికారంలోకి వచ్చింది. తప్పుడు కేసులు, వేధింపులు, కుట్ర రాజకీయాలు టీడీపీని ఆపలేవనే వాస్తవాన్ని తండ్రి బాటలో నడుస్తున్న జగన్ రెడ్డి గ్రహించాలని ధూళిపాళ్ల హెచ్చరించారు.

## నారా బ్రాహ్మణి గురించి మాట్లాడే అర్హత రోజాకు లేదు

### గాలి భాను ప్రకాష్ తీవ్రస్థాయిలో మండిపాటు



తిరుపతి (చైతన్యరథం): మంత్రి రోజాపై నగిరి టీడీపీ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి రోజా నోరు డ్రైనేజీ అని, ఆమె 2014లో అద్దె ఇంట్లో ఉండేవారని.. ఇప్పుడు బెంగళూర్, హైదరాబాద్, చెన్నై ఇలా ప్రతి ఊరులో ఒక సొంత ఇల్లు ఉందన్నారు. అమెకు అమె నంబర్ వన్ అనుకుంటున్నారని, మేము మాత్రం అమెను వ్యాంప్‌గా చూస్తామన్నారు. నారా బ్రాహ్మణి గురించి మాట్లాడే కనీస అర్హత ఆమెకు లేదన్నారు. మంత్రి రోజా నోరు పారేసుకునీ ఎప్పుడు బజారు మనిషిలా ప్రవర్తిస్తారని భాను ప్రకాష్ అన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాలేదని, యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని, చేసింది చెప్పటానికి వాళ్లకు ఏమి లేదని.. అందుకే డైవర్ట్ పాలిటిక్స్ చేయటానికి చంద్రబాబును అరెస్ట్ చేశారని విమర్శించారు. టీటీడీ ఉద్యోగులకు పాదిరెడు వద్ద ఇచ్చిన ప్లాట్స్ పెద్ద స్కామ్ అని ఆరోపించారు. భూమి ఉన్న వారి వద్ద నుంచి ఎకరాకు రూ. ఐదు లక్షలు చొప్పున కొనుగోలు చేసి.. ఆ సొమ్ము టీటీడీ హుండీ నుంచి తీసుకున్నారని ఆరోపించారు. ఆదాయపు పన్నుశాఖ రిటర్న్ తెమ్మనండి.. బహిరంగ చర్చకు తాను సిద్ధమన్నారు. ఢిల్లీ పెద్దల అపాయింట్‌మెంట్ కోసం నారా లోకేష్ ప్రయత్నం కూడా చేయలేదని, మీడియా, లీగల్ టీమ్‌తో చర్చించటానికే వెళ్ళారని భానుప్రకాష్ అన్నారు. డబ్బు బదలాయింపు లేని దాన్ని స్కాం అని ఎలా అంటున్నారని ప్రశ్నించారు. జగన్ ఎప్పుడు సింగల్, సింగల్ అంటారని, ఆయన 2019లో సింగల్‌గా రాలేదని, తెలంగాణ సీఎం కేసీఆర్‌తో పాటు ఎంతో మందితో కలిసారని, వారి నుంచి డబ్బులు కూడా తీసుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి అన్యాయం చేయటానికి కేసీఆర్, జగన్‌ను పావుగా వాడుకున్నారని భాను ప్రకాష్ అన్నారు.

## ఫ్యాబ్రికేటెడ్ కేసుతో జగన్ రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయం

- తప్పుడు కేసులతో చంద్రబాబు ఆశయాన్ని దెబ్బతీయలేవ్
- నియోజకవర్గ టిడిపి బీసీ విభాగం అధ్వర్యంలో మొవ్వ మండలం కూచిపూడిలో ఏర్పాటు చేసిన 'బాబుతో నేను' దీక్షలో కొల్లు రవీంద్ర



పామర్రు (చైతన్యరథం): అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయగలవేమో గానీ, రాష్ట్ర భవిష్యత్తును బాగు చేయాలనే చంద్రబాబు ఆశయాన్ని ఏమీ చేయలేవు జగన్ రెడ్డి. తప్పుడు కేసు పెట్టి కక్ష సాధించాలనుకునే జగన్ రెడ్డి అంతకు పదింతలు అనుభవిస్తాడని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గం మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం అధ్వర్యంలో రాష్ట్ర టిడిపి బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన నిర్వహించిన 'బాబుతో నేను' రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. చంద్రబాబు రాష్ట్రం కోసం, రాష్ట్రంలోని యువత, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల జీవితాల కోసం ఆలోచిస్తారు. కానీ జగన్ రెడ్డి మాత్రం రాష్ట్రాన్ని నాశనం చేయడం, ప్రతిపక్షాలపై కక్ష సాధించడంపై దృష్టి పెట్టారని మండిపడ్డారు. లక్షల కోట్లు బడ్జెట్ పెట్టిన చంద్రబాబు అవినీతి చేశాడంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో పారదర్శకత ఏ స్థాయిలో ఉంటుందో.. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ఏర్పాటు ఒప్పందాలే ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. కనీసం జీవోలు కూడా అందుబాటులో లేకుండా చేసిన జగన్ రెడ్డి.. చంద్రబాబు పాలన గురించి మాట్లాడడం హాస్యాస్పదం. సీబీఐ 11, ఈడీ 9 కేసులున్న జగన్ రెడ్డి, తన అవినీతి బురదను అందరికీ అంటించాలనుకుంటున్నాడు. రాజకీయ నాయకులు పాలసీ తయారు చేస్తే, దాన్ని అధికారులు అమలు చేస్తారు. ఈ రోజు జగన్ రెడ్డి పంచన చేరిన నీలం సాహ్ని, అజేయ కల్లాం రెడ్డి, ప్రేమ్ చంద్రారెడ్డి ఆ రోజు స్కిల్ డెవలప్మెంట్ వ్యవస్థను నడిపారు. వారిని ఎందుకు విచారణ చేయడంలేదో సమాధానం చెప్పాలి. ఈ రోజు రోడ్డెక్కి చంద్రబాబుకు మద్దతిస్తున్న గొంతుకలే చంద్రబాబు నీతి నిజాయితీకి నిదర్శనం. యువతకు మెరుగైన ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలన్న అతని ఆశయాన్ని చంపేయాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. ఎన్ని కుట్రలు చేసినా.. చంద్రబాబు ఆశయాన్ని, అభివృద్ధిపై ఆయన విజన్‌ను దెబ్బతీయడం జగన్ రెడ్డికి సాధ్యం కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వీరంకి పరుశురాం, మొవ్వ మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వర రావు పార్లమెంటు తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వల్లూరుపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ

# 8వ రోజూ కొనసాగిన నిరసన కార్యక్రమాలు

**పలు నియోజకవర్గాల్లో రిలే నిరహార దీక్షలు, అర్ధనగ్న ప్రదర్శనలు చేపట్టిన టీడీపీ శ్రేణులు - చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్**






















అమరావతి చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు వ్యతిరేకంగా రాష్ట్రంలో 8వ రోజూ టీడీపీ నేతల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు, నిరసన కార్యక్రమాలు కొనసాగించారు. తెలుగు రైతు, బీసీ విభాగం ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. జగన్ రెడ్డి అవినీతిని ఎండగట్టడంతో పాటు ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా నేతలు మండిపడ్డారు. చంద్రబాబునాయుడుకి వస్తున్న ప్రజాదరణ చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బెంబేలెత్తిపోతున్నారని అందుకే కుట్రపూరితంగా ఆయనను అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. ఆధారాలు లేకుండా అక్రమ అరెస్ట్ ద్వారా ప్రజాస్వామ్యాన్ని కూని చేశారన్నారు. అనంతపురం జిల్లా హిందూపురం నియోజకవర్గంలో వేలాది మంది మహిళలతో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో దళిత నాయకులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షలో నందమూరి రామకృష్ణ పాల్గొని తన సంఘీభావం తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబు నాయుడుని విడుదల చేయాలని నినాదాలు చేశారు. జగన్మోహన్ రెడ్డి వేషధారణలో వున్న వ్యక్తికి చీర కట్టి, పూలు పెట్టి, గాజులు తొడిగి మహిళలు నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడుని చూసి భయపడుతున్న జగన్ లేనిపోని ఆరోపణలు చేసి అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. నెల్లూరు రూరల్ లో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. విశాఖ ఆర్కే బీచ్ లో టీడీపీ నేత గండి బాబ్జి జలదీక్షకు దిగారు. చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సముద్రంలో నిలబడి వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీడీపీ నేతలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాలలో పొలిట్ బ్యూరో సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నక్కా ఆనందబాబు, గోరంట్ల బుచ్చియ్య చౌదరి, ఎండీ షరీఫ్, బొండా ఉమామహేశ్వరరావు, రెడ్డెప్పగారి శ్రీనివాసులురెడ్డి, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్, పల్లా శ్రీనివాసరావు, రెడ్డి అనంతకుమారి, కె.ఎస్ జవహర్, గన్ని వీరాంజనేయులు, జీవి ఆంజనేయులు, ఏలూరి సాంబశివరావు, మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహాయాదవ్, పులివర్తి నాని, మాజీ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, రాష్ట్ర, మండల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.







# రాజకీయకక్షతో బలిపీఠంపై యువత భవిత!

అరాచకులను, విద్వేషకులను, అజ్ఞానులను, విషం నింపుకొన్నమతి స్థిమితం లేని వారిని ఎన్నుకొంటె ఏమవుతుంది సమస్తం విధ్వంసమే. ప్రజావేదిక, అమరావతి, పోలవరం, రహదారులు, పరిశ్రమలు, విద్య, వైద్యం, సాగునీటి ప్రాజెక్టులు, నైపుణ్యాభివృద్ధి సంస్థలను, యువత భవితను, విధ్వంసం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే అలోచనలు జగన్ రెడ్డిలో మచ్చుకు కూడా లేవు. నాలుగున్నరేళ్లుగా అటువంటి ఆలోచన చెయ్యలేదు కూడా. ఎంత సేపు రాజకీయ ప్రత్యర్థులపై కేసులు పెట్టడం ఎలా? వారిని అణచి వెయ్యడం ఎలా? రాజకీయంగా లబ్ది పొందడం ఎలా వంటి అంశాలపైనే ఆయన ఎక్కువగా ఆలోచిస్తున్నారు. నాణ్యమైన విద్య,నైపుణ్యాల అభివృద్ధి పట్ల దారుణ నిర్లక్ష్యం మూలంగా పట్టా చేతపట్టిన విద్యార్థులు ఉపాది వేటలో చతికల పడటం చూస్తున్నాం. లక్షలాది మంది విద్యార్థులు ఇంజనీరింగ్ పట్టాలు పుచ్చుకొని ఉద్యోగం కోసం బారులు తీరుతున్నవారిలో 15శాతం అభ్యర్థులకైనా తగిన పరిజ్ఞానం ఉండటం లేదని పారిశ్రామిక వర్గాలు అంటున్నాయి. విద్యార్థులు పట్టాలు సంపాదిస్తున్నారు తప్ప, ఉద్యోగ బాధ్యత నిర్వహణకు అవసరమైన నైపుణ్యాలు కొరవడుతున్నాయి. నైపుణ్యంతో కూడిన విద్య వ్యక్తి విజ్ఞానం, వికాసం, ఉపాధి, సామాజిక జీవనాలకే కాకుండా రాష్ట్రాభివృద్ధికి ఎంతో ఉపయోగ పడుతుంది. నైపుణ్యం లేని విద్యతో రాష్ట్రంలో నిరుద్యోగం పెరుగుతుంది. నైపుణ్యం లేని కారణంగా ఉద్యోగానికి పనికి రాకుండా పోతున్నారు. ఎక్కువగా చదువు కొక పోయినా,తగిన నైపుణ్యం నేర్పరితనం గల విద్యతోనే యువత భవిత ముడిపడి ఉందనడంలో సందేహంలేదు.ఆ ఉద్దేశంతోనే యువతకు నైపుణ్యత అవసరాన్ని గుర్తించిన చంద్రబాబు యువతకు ఉద్యోగ అవసరాలకు తగినట్లు తీర్చి సిద్దేందుకు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు నెలకొల్పి పట్ట భద్రులను పనిమంతులుగా తీర్చిదిద్దాలని నైపుణ్యాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారు. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక చంద్రబాబుపై కక్షతో యువత బంగారు భవితకు బాటలు వేసే నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ధ్వంసం చేశారు. యువతకు ఉచితంగా శిక్షణ ఇస్తున్న నైపుణ్యాభివృద్ధి కేంద్రాలపై దుష్ట రాజకీయాలు చేస్తూ వాటిని మూసివేసి లక్షలాది మంది యువత జీవితాలను బలిపీఠంపైకి నెడుతున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో కుంభకోణం అంటూ ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేసి అయనపై కక్షతో విద్యార్థులను నిపుణులుగా తీర్చి దిద్దే నైపుణ్య శిక్షణా కేంద్రాలను నాశనం చేశారు.

ప్రభుత్వ కళాశాలలు, విశ్వ, విద్యాలయాలలో, ల్యాబ్‌లలో మౌలిక సౌకర్యాలు,బోధకుల కొరత కారణంగా చదువు పూర్తి చేసినవారికి వెంటనే ఉద్యోగాలు లభించే అవకాశం తక్కువగా ఉండటంతో చదువు పూర్తయ్యే నాటికే వారిని ఉద్యోగాలకు సిద్ధం చేసేందుకు నాపుణ్యాభివృద్ధి కేంద్రాలను అప్పటి సియం చంద్రబాబు ఏర్పాటు చేశారు. ప్రతిష్టాత్మక సంస్థ సీమేన్స్‌తో ఒప్పందం చేసుకొని 6ఎక్స్ లెన్స్ కేంద్రాలు, 36 నైపుణ్యాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేశారు. ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆయా కేంద్రాల్లో 2,13 లక్షల మందికి శిక్షణ ఇప్పించారు. 72వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించారు. చంద్రబాబుపై కక్షతో శిక్షణా కేంద్రాలపై కాలకూట విషం చిమ్ముతున్నారు. రాష్ట్రంలో శిక్షణ ఇస్తున్న సీమెన్స్ సాఫ్ట్ వేర్, డిజైన్ టెక్ వంటి సంస్థలపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో భవిష్యత్‌లో రాష్ట్రానికి మరో సంస్థ వచ్చే పరిస్థితి లేదు.రాష్ట్రం నాశనం అయినా పర్వాలేదు, యువత భవిత బలిపీఠం ఎక్కినా పర్వాలేదని కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి . దేశంలో మరెన్నో రాష్ట్రాలు, నైపుణ్యాభివృద్ధి అవసరాన్ని గుర్తించి సీమెన్స్ ఒప్పందం చేసుకొన్నాయి. కొన్ని ప్రముఖ విద్యాసంస్థలు, విశ్వ విద్యాలయాలు కూడా తమ విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు నేరుగా సీమెన్స్ తో కలిసి పని చేస్తున్నాయి. యువత నిపుణులు కావాలని, పేరున్న సంస్థలలో మంచి ఉద్యోగాలు దక్కించుకోవాలని, భారీగా జీతాలు పొందాలని, చంద్రబాబు ఆలోచిస్తే ఈ అసురుడు జగన్ రెడ్డి ఆయనపై పగపట్టి అయన ఏర్పాటు చేసిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను చంపేసారు. అద్భుతంగా పనిచేస్తున్న మూడు ఎక్స్ లెన్స్ కేంద్రాలను మూసివేసి,అక్కడున్న విలువైన యంత్రాలను,సాఫ్ట్ వేర్ ను నిరుపయోగంగా మార్చారు. యువతకి శిక్షణ దూరం చేశారు. శిక్షణ దూరం అయితే విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకం కానుంది.

నైపుణ్య శిక్షణ లేకపోతె విద్యార్థులకు ఉద్యోగాలు రాక వారి భవిష్యత్ ప్రమాదంలో పడనుంది. నైపుణ్యం లేకుండా యువతకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ఏ సంస్థలు ముందుకు రావు.తానూ పేదల పక్షపాతినంటూ ఊరేగే పెద్దమనిషి పేద పిల్లను పెద్ద, పెద్ద విశ్వవిద్యాలయాల్లో శిక్షణ ఎలా పొందుతారో, వారికి నైపుణ్య శిక్షణ ప్రాధాన్యత తెలియదా? నిజంగా యువత భవిష్యత్ కోరుకొనే ఏ ప్రభుత్వం అయినా ఎక్సలెన్స్ కేంద్రాలను కొనసాగించి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు మరిన్ని పేరున్న సంస్థలను రాష్ట్రానికి తీసుకు వచ్చేవారు. పీజు రీఎంబర్స్ మెంట్ పథకంలో చదువు కొన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు పేదల పిల్లలు ఇతర రాష్ట్రాలకు వెళ్లి శిక్షణ పొందాలంటే శిక్షణ భారం అవుతుంది. ఒక వేళ ఖర్చుపెట్టినా సీమెన్స్,ఇతర పెద్ద సంస్థల అధ్వర్యంలో అందించే తరహా శిక్షణ అక్కడ దొరకదు. అదే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాల్లో అయితే శిక్షణ అంతా ఉచితంగా పొందవచ్చు. చదువుతో పాటు శిక్షణ అందించగలిగితే ఉద్యోగాలు లభిస్తాయి. కావునా యువత భవిష్యత్‌కు బంగారు బాటలు వెయ్యడమే లక్ష్యంగా చంద్రబాబు కృషిచేస్తే, యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగాలు దక్కకుండా జగన్ రెడ్డి ప్రభుత్వం అడ్డుపడుతుంది. అధికారం కోసం యువతకి గంపేడు అశలు కల్పించి గద్దెనెక్కాక నిరుద్యోగ యువతను దారుణంగా దగా చేశారు జగన్మోహన్ రెడ్డి.అధికారం లోకి రాగానే మొట్ట మొదట చేసే పని ప్రభుత్వ ఉద్యోగాల్లో కాళీగా వున్న 2.30లక్షల ఉద్యోగాలు భర్తీ చేయ్యడమే అన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని యువతని బులిపించి అధికారంలోకి వచ్చారు. నాలుగున్నరేళ్ల దాటినా ఎటువంటి జాబ్ క్యాలెండర్ విడుదల చెయ్యకుండా నిరుద్యోగులను వంచించారు. తెలుగుదేశం హయాంలో రూ.17లక్షల కోట్ల ఎంవోయూలు కుదుర్చుకొని 10లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే కాకా 34 లక్షల మంది ఉపాధి, ఉద్యోగావకాశాలకు ప్రణాళికలు రూపొందించడం జరిగింది. 5ఏళ్లలో అయిదు లక్షల మందికి ఉద్యోగాలిచ్చినట్లు అసెంబ్లీలో అప్పటి పరిశ్రమల మంత్రి చెప్పారు. కానీ ఈ నాలుగున్నరేళ్లలో వైసిపి ప్రభుత్వం తెచ్చిన కంపెనీలు తెచ్చిన పరిశ్రమ ఒక్కటి లేదు.కొత్త పరిశ్రమలు తేకపోగా ఉన్న కంపెనీలు తరిమేసి యువతకు ఉపాధి దూరం చేశారు. టీడీపీ హయాంలో యువతకు కార్పోరేషన్ల ద్వారా సబ్సిడీ, బ్యాంకు రుణాలు ఇస్తే వైసిపి ప్రభుత్వం వాటిని ఆపేశారు.సెంటర్ పర్ మోనిటరింగ్ ఇండియన్ ఎకానమీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 ఏప్రిల్ నాటికి 4.0శాతం ఉన్ననిరుద్యోగిత రేటు 2022 ఫిబ్రవరి నాటికి 13శాతానికి పెరగడం ప్రభుత్వం చేతకాని తనానికి అద్దం పడుతుంది. ఉద్యోగ, ఉపాధి కల్పన కేంద్రంగా ఉన్న అమరావతిని ఆపేసి 15 లక్షల? ఉద్యోగాలకు గండి కొట్టారు. ఉపాధికి ఊతం ఇచ్చే విదేశీ విద్య, స్వయం ఉపాధి రుణాలు స్కిల్ డెవలప్ మెంట్, ఎన్టీఆర్ స్టడీ సర్కిల్స్ రద్దు చేశారు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానన్న హామీకికి తూట్లు పొడిచారు. యువతకి స్వయం ఉపాధి రుణాలు ఇవ్వలేదు.తెలుగుదేశం హయాంలో ఐటీ అభివృద్దితో 34వేల మందికి ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్దితో 72వేలమందికి ఉద్యోగావకాశాలు ఉద్యోగ కల్పన జరిగింది, నైపుణ్యాభివృద్ది శిక్షణలో దేశంలో మొదటి స్థానంసాధించింది.గత ప్రభుత్వం ఐదేళ్లలో 2 సార్లు డీఎస్సీ నిర్వహించి 17591 ఉద్యోగాలిస్తే ప్రతి ఏటా డీఎస్సీ అన్న జగన్ రెడ్డి ఇంతవరకు కనీసం ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదు. జగన్ రెడ్డి కొత్తగా రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురాక పోగా? కమీషన్ల కోసం ఉన్న కంపెనీలను తరిమేసి 34 లక్షల మంది యువత భవిష్యత్‌ను నాశనం చేశారు.

## దక్షిణాది రాష్ట్రాలపై వేలాడుతున్న కత్తి

### నియోజకవర్గాల పునర్విభజనపై తమిళనాడు సీఎం స్టాలిన్ ఆందోళన

చెన్నై: పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టడంపై అటు లోక్‌సభలో చర్చ జరుగుతుండగా, అటు పార్లమెంటు వెలుపల కూడా బిల్లు ఉద్దేశాలు, ప్రవేశపెట్టిన సమయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గాల పునర్విభజనను దక్షిణ భారత రాష్ట్రాలపై వేలాడుతున్న కత్తిగా డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇదొక రాజకీయ యుక్తి. జనాభా అధారంగా పార్లమెంటు సీట్లు పెరిగితే దక్షిణ భారత రాష్ట్రాలకు రాజకీయ ప్రాధాన్యం తగ్గుతుంది అని తమిళనాడు సీఎం కార్యాలయం (సీఎంఓ) ఓ ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేసింది. ఇది రాజకీయంగా చైతన్యం కలిగిన తమిళనాడు వంటి రాష్ట్రాలను మొగ్గలోనే తుంచివేసే చర్యగా తప్పుపట్టింది. మహిళా రిజర్వేషన్ బిల్లును మేము స్వాగతిస్తున్నాం. కానీ, ఇదే సమయంలో డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది ప్రజలకు ఎలాంటి నష్టం చేయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇవ్వాలని మేము కోరుతున్నాం. డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాల ప్రజలకున్న భయాందోళనలను ప్రధాని తొలిగించాల్సిన అవసరం ఉందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కృష్ణా ట్రిబ్యునల్‌లో ఏపీ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ

ఢిల్లీ: కృష్ణా ట్రిబ్యునల్‌లో ఏపీ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన ఇంటర్‌లొకేటరీ అప్లికేషన్‌ను ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా తెలంగాణ 90 టీఎంసీల నీరు వాడకుండా ఆపాలని ఏపీ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను విచారించే అధికారం తమకు లేదని, తగిన వేదికలను ఆశ్రయించాలని కృష్ణా ట్రిబ్యునల్ స్పష్టం చేసింది.

## సౌదీ అరేబియాలో ప్రవాసాంధ్రుల ఆందోళన

### చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని మండిపాటు



సౌదీ అరేబియా (చైతన్యరథం): ఏపీలో అంబేద్కర్ రాజ్యాంగం బదులుగా రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని, వైసీపీ పాలన చూస్తుంటే రాష్ట్రం ఏమైపోతుందోనన్న భయం కలుగుతోందని సౌదీఅరేబియాలోని ప్రవాసాంధ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ సౌదీ అరేబియా రాజధాని రియాద్ నగరంలో తెలుగువారు నిరసన చేపట్టారు. సైకో పోవాలి... సైకిల్ రావాలని అనే నినాదంతో పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాడు టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన సిల్క్ డెవలప్ మెంట్ సెంటర్ల ద్వారా తాము ప్రత్యేక శిక్షణ తీసుకోవడం వల్లే నేడు తమకు దుబాయ్ లాంటి దేశాల్లో మంచి ఉద్యోగాలు లభించాయని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ పథకముల ద్వారా లబ్ది పొందిన తాము దుబాయ్‌లోని ఇండస్ట్రియల్ ఎలెక్ట్రిసియాన్స్ , హెవీ ఎక్విప్మెంట్, ఆపేటర్స్, వెల్డర్స్, సాంకేతిక నిపుణులుగా మంచి హోదాల్లో ఉద్యోగాలు చేస్తున్నామన్నారు. యువతకు శిక్షణ ఇచ్చిన చంద్రబాబును అక్రమ కేసులో అరెస్టు చేయడం దుర్మార్గమని, ప్రభుత్వం వెంటనే ఈ కేసును వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తప్పుడు ఆధారాలతో న్యాయస్థానాల్ని తప్పుదారి పట్టిస్తే రాబోయే రోజుల్లో వైసీపీ నేతలకు సరైన గుణపాఠం చెప్పకతప్పదన్నారు. చంద్రబాబుకు మద్దతు తెలిపిన వారిలో తనజీబు, జుబైల్, దమ్మామ్, ఖిబర్, రియాద్ చంద్రబాబు అబిమానులు అందరికి పేరు పేరున సౌదీ అరేబియా టీడీపీ అధ్యక్షులు ఖాలిద్ సైపుల్లా తదితరులు ఉన్నారు. కష్టాల్లో ఉన్న అధినేతకు అండగా నిలిచిన ప్రతిఒక్క తెలుగువాడికి ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షులు రావి రాధాకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## టీడీపీ కుటుంబాలను గ్రామంలోకి అనుమతించాలని హైకోర్టు ఆదేశం

పల్నాడు: పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో వైసీపీ నేతలు బహిష్కరించిన 64 కుటుంబాలను వెంటనే గ్రామంలోకి అనుమతించాలని హైకోర్టు బుధవారం ఆదేశించింది. గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులైన 64 కుటుంబాలను వైసీపీ నేతలు వేధింపులకు గురి చేసి 2019లో గ్రామ బహిష్కరణ వేటు వేశారు. కాగా ఈ విషయంపై ఆ కుటుంబాలు హైకోర్టులో రిట్ పిటీషన్ వేశాయి. ఆ 64 కుటుంబాలను ఎందుకు గ్రామ బహిష్కరణ చేశారనే విషయంపై హైకోర్టు విచారణ చేపట్టింది. బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని హైకోర్టును న్యాయవాదులు కోరారు. తెలుగుదేశం పార్టీపై ఉన్న అక్కసుతోనే తీవ్ర మానసిక వేదనకు గురిచేసి గ్రామం నుంచి బహిష్కరించి వేశారని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోకి వస్తే చంపేస్తామని వైసీపీ నేతలు బెదిరిస్తున్నారని.. బాధిత కుటుంబాల తరుపు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. పిటీషనర్ల తరుపు వాదనలతో న్యాయస్థానం ఏకీభవించింది. 64 కుటుంబాలను వెంటనే గ్రామంలోకి అనుమతించాలని కోర్టు అదేశాలు ఇచ్చింది. రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. పిటీషనర్ల తరుపున నర్రా శ్రీనివాస్, ముప్పాల బాలకృష్ణ వాదనలు వినిపించారు.

## టీడీపీ హయంలో
# 149 రూపాయలకే ఫైబర్ నెట్, కేబుల్ కనెక్షన్

- ఇప్పుడు అదే కనెక్షన్ కు 350రూపాయలు వసూలు చేస్తున్నారు
- ఎవరు అవినీతి చేస్తున్నారో ప్రజలు తెలుసుకోవాలి
- చంద్రబాబుపై అక్రమ కేసులు అన్నది ఈ విషయంతోనే తెలిసిపోతుంది
- చెన్నేకొత్తపల్లిలో బీసీ నేతల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల సునీత
- కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన సునీత



**రాప్తాడు (చైతన్యరథం):** టీడీపీ ప్రభుత్వ హయాంలో 149కే ఫైబర్ నెట్ కనెక్షన్ ఇచ్చి పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంచామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అదే వైసిపి ప్రభుత్వంలో 350 రూపాయలకు పెంచారని.. దీనిని బట్టి ఎవరు అవినీతి చేస్తున్నారో ఎవరు ప్రజలకు మేలు చేస్తున్నారో అర్థమవుతోందని ఆమె అభిప్రాయపడ్డారు. టీడిపి అధినేత చంద్రబాబు అరెస్టుపై నిరసిస్తూ చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ బీసీ సెల్ నాయకులు రిలే దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొని వారికి మద్దతు తెలిపారు. అనంతరం కళ్లకు గంతలు కట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అలాగే చంద్రబాబు అక్రమ అరెస్టును వివరిస్తూ ఆర్టీసీ బస్సుల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ అంశంలో వేలాది మందికి శిక్షణ ఇచ్చామని వారు ఇప్పుడు దేశంలోని ప్రముఖ నగరాల్లో ఉపాధి పొందుతున్నారని కొంతమంది విదేశాల్లో కూడా ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు తరువాత కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తోపాటు విదేశాల్లో ఉన్నవారు కూడా వచ్చి చంద్రబాబు వల్లే తమకు ఉద్యోగాలు వచ్చాయని చెబుతున్నారని దీనికి ఏపీ ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. సిఐడి అధికారులు కూడా వాస్తవాలు గ్రహించాలని సూచించారు. ఇప్పుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు బెయిల్ వస్తే ఫైబర్ గ్రిడ్ కేసు వేయాలని చూస్తున్నారని అసలు అందులో ఏం జరిగిందో ఒకసారి వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. 149 రూపాయలకే పేద మద్దతు వర్గాలకు ఇంటర్నెట్, కేబుల్ సౌకర్యం అందుబాటులోకి తెచ్చిన చరిత్ర చంద్రబాబుకు ఉందన్నారు. ఇప్పుడు అదే వైసిపి ప్రభుత్వం 350 రూపాయలు వసూలు చేస్తామన్నారు. ఎవరు ప్రజలకు లాభం చేసే పనులు చేస్తున్నారో సిఐడి వారు కూడా వాస్తవాలు గ్రహించాలన్నారు. ఇవాళ ముఖ్యమంత్రి చెప్పారని చేస్తే గతంలో ఐఏఎస్ అధికారి శ్రీ లక్ష్మి తరహాలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు అక్రమాలు చేసే వారిని వదిలేసి సుదీర్ఘకాలం పాటు రాష్ట్రానికి సేవలు అందించిన చంద్రబాబును అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. వైసీపీ ఎమ్మెల్యేలు చేస్తున్న అక్రమాలు అన్ని ఇన్ని కావని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిపై కచ్చితంగా విచారణ జరుగుతుందన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆయన సోదరులు చేస్తున్న అరాచకాలు దందాల గురించి కచ్చితంగా తమ ప్రభుత్వం వచ్చాక విచారణ చేసి తీరుతామన్నారు. ఇటీవల భూములు ఆక్రమించి ప్లాట్లు వేస్తున్నారని అలాంటి వాటిని ఎవరూ కొనుగోలు చేయవద్దని పరిటాల సునీత సూచించారు. వాటి వల్ల భవిష్యత్తులో మీకు నష్టం ఉంటుందని కచ్చితంగా ప్రభుత్వం ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. మరోవైపు బీసీలకు వైసిపి ప్రభుత్వం ఏం చేసిందో సమాధానం చెప్పాలన్నారు. మొదటినుంచి బీసీలకు పదవులు ఇవ్వడం కానీ వారికి మేలు జరిగేలా.. చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. చంద్రబాబు అరెస్టుతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని త్వరలోనే ఆయన కడిగిన ముత్యంలో బయటికి వస్తారని పరిటాల సునీత స్పష్టం చేశారు.

## కోర్టు సముదాయంలో చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ లాయర్ల నిరసన గళం



**విశాఖపట్నం (చైతన్యరథం):** విశాఖ జిల్లా కోర్టు సముదాయం వద్ద చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ నిరసన గళం విప్పారు.. ప్రతిపక్ష నేత చంద్రబాబు మీద రాజకీయ కక్ష తోడే అక్రమ కేసులు పెట్టారని అరెస్టు చేసే విధానం చట్ట వ్యతిరేకంగా ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నడుస్తుందా అనే అనుమానం రేకెత్తుతుంద న్నారు. కనీస సాక్షదారాలు లేకుండా సెక్షన్లు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల భవితవ్యానికి సహాయపడే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లోని ఏర్పాటు చేసి మేలు చేసినటువంటి వ్యక్తిని అక్రమంగా జైల్లో చొరబెట్టారని ఆగ్రహించారు.

మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పిఎస్ నాయుడు, విశాఖ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సుమన్, విశాఖ బార్ కౌన్సిల్ మాజీ కార్యదర్శి రమాదేవి, బి రాజ శేఖర్, డి దుర్గ ప్రసాద్, సవిలి సతీష్ కుమార్, ఎన్ వి సుమన్, డి నరేష్ కుమార్, పి కిరణ్ కుమార్, ఎస్ రమేష్ కుమార్, కృష్ణ మూర్తి, వర ప్రసాద్, బాలాజీ, సత్యనారాయణ, ఏ శ్రీని వాసులు తదితర సీనియర్ న్యాయవాదులు ప్లెకార్డు లు చేత బట్టి నిరసన వ్యక్తం చేశారు. తుదకు న్యాయ మే గెలుస్తుందని చంద్రబాబుపై కేసులని విగిపోతాయని చెప్పుకొచ్చారు.

# రైతుకి అండ తెలుగుదేశం జెండా



- కరెంటు తీగలు తెగి గేదెలు చనిపోతే ప్రభుత్వానికి పట్టదా?
- తెలుగుదేశం పార్టీ తరపున వర్ల కుమార్ రాజా రూ.10వేలు ఆర్థిక సాయం

**పామర్రు (చైతన్యరథం) :** కరెంటు కోతలకూ సంబంధం లేదంటారు. కరెంటు తీగలు పడి మనుషులు, జంతువులు చనిపోతే కూడా తమకు సంబంధం లేదని వ్యవహరిస్తున్నారు. ఇంతటి దుర్మార్గ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు రాష్ట్రానికి అవసరమా అని వర్ల కుమార్ రాజా నిలదీశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ తరపున చనిపోయిన గేదె రైతుకు రూ.10వేలు ఆర్థిక సాయం అందించి తోడుగా ఉంటామని భరోసా కల్పించారు. పామర్రు మండలం రిమ్మనపూడి గ్రామంలో మద్దాలి ప్రకాశ్ రావు అనే రైతుకు చెందిన గేదెపై కరెంటు తీగలు తెగిపడి చనిపోయింది. గేదె మరణంతో రూ.70వేల వరకు నష్టపోయినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి గేదె మరణించి, కుటుంబం నష్టపోతే ఎమ్మెల్యే, అధికారులు తమకు సంబంధం లేదని తప్పించుకోవడం ఏంటని నిలదీశారు. ఆదుకోవాల్సిన అధికారులు కూడా చేతులెత్తేయడంపై అసహనం వ్యక్తం చేశారు. అనైతిక పాలన అందించే జగన్ రెడ్డి ప్రభుత్వం కుప్పకూలిపోనుందని, త్వరలోనే మనందరి ప్రభుత్వం వస్తుందని, నష్టపోయిన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తామని వర్ల కుమార్ రాజా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుదర వల్లి ప్రవీణ్ చంద్ర, మండల పార్టీ కార్యదర్శి ఈడే నాని, రాష్ట్ర బీసీ నాయకులు శోభన్ బాబు, పార్లమెంటు నాయకులు వల్లూరిపల్లి గణేష్ , తెలుగు యువత నియోజక వర్గం అధ్యక్షుడు కేదరాశపల్లి శ్రీనివాసరావు, పామర్రు టౌన్ కార్యదర్శి మంతెన రామాం జనేయులు, ఉప్పలపాటి రాజబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు కాసరనేని ప్రసాద్, మరీదు దుర్గా ప్రసాద్, రాంప్రసాద్ , యార్లగడ్డ పూర్ణ ప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అనపర్తి నియోజకవర్గం అనపర్తి దేవి చౌక్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వరకు చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు వివరిస్తూ కర పత్రాలను వంకులకు, ప్రజలకు అందచేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్య క్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తదితరులు.

# చంద్రబాబు అరెస్టును బీసీ లోకం ఖండిస్తోంది

- ఈ అరెస్టుతో ఎక్కువగా బాధపడుతోంది బీసీలు మాత్రమే
- బీసీల చేపట్టిన రిలే దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్



**ధర్మవరం (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టు తర్వాత బీసీలంతా ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చారని.. ప్రభుత్వ తీరుని ముందుగా వారే తప్పుపట్టారని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ధర్మవరంలో బీసీలు చేపట్టిన రిలే దీక్షలో పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు వారికి తన సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఒకప్పుడు ఎన్టీఆర్ దగ్గర నుంచి చంద్రబాబు వరకు బీసీలకు రాజ్యాధికారం తీసుకొని రావడం కోసమే తపించారని శ్రీరామ్ అన్నారు. వారిని రాజకీయంగా ఆర్థికంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా ఈ జిల్లాలో బీసీలకు అనేకమందికి రాజకీయ ప్రాధాన్యం కల్పించారన్నారు. ఇటీవల రాయదుర్గం పర్యటనలో కూడా బీసీల గురించి చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారన్నారు. బీసీల కోసం ఇంతగా ఆయన పరితపించారు కాబట్టే ఆయన అక్రమ అరెస్టును బీసీ లోకమంతా ఖండించిందని శ్రీరామ్ గుర్తు చేశారు. పండుగను సైతం పక్కనపెట్టి గత ఎనిమిది రోజులుగా జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని శ్రీరామ్ అన్నారు. ఇదే స్ఫూర్తితో మరో ఆరు నెలలు పోరాడుదామని చంద్రబాబు బయటకు వచ్చిన తర్వాత కచ్చితంగా పార్టీని అధికారంలోకి తీసుకొస్తారని అప్పటివరకు మన పోరాటం ఆపకూడదని ఈ సందర్భంగా శ్రీరామ్ సూచించారు..

# ఆగని ఆందోళనలు.. కొనసాగుతున్న దీక్షలు

- అక్రమ అరెస్టు పై నిరసనల వెల్లువ
- వైసీపీ కథ కి ముగింపు... పల్లా శ్రీనివాస్
- ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయి.. బొండా జగన్నాథం



**గాజువాక (చైతన్యరథం) :** టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు పై ఆందోళలు కొనసాగుతూనే ఉన్నాయి. టీడీపీ నాయకులు నిరసనలు వెళువెత్తుతున్నాయి. దీనిలో భాగంగా గాజువాక నియోజక వర్గం జీవీఎంసీ 87 వార్డు వడ్లపూడి నిర్వాశిత కాలనీలో టీడీపీ నాయకు లు నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు అరెస్టుతో రాష్ట్రమంతా నిరసనలు చేస్తున్నారని ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై తిరగబడుతున్నారనే భయంతో అరెస్టులుతో బయపెడుతున్నారని అయినా టీడీపీ నాయకులు ఆందోళనలు కొనసాగిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ కి ఓటమి భయం పట్టుకుంది అని అందుకే చంద్రబాబు పై కుట్ర పూరిత అభియోగాలు మోపారని అన్నారు. అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంకి ప్రజలు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని అరెస్టులుతో ఆందోళనలు ఆపలేరన్నారు. అనంతరం పద్మశాలి వీధిలో ఉమా మార్కండేయ ఆలయంలో చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల అవ్వాలని, ఆయన ఆరోగ్యం బాగుండాలని 101 కొబ్బరికాయాలు కొట్టి స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమం లో ప్రసాదులు శ్రీనివాస్, రాజన్ రాజు, విజయ రామరాజు, సత్తిబాబు, రాంబాబు,డీవీ. అప్పారావు,గెద్దాద రాంబా బు, భాగ్యలక్ష్మి, జోసెఫ్, గెద్దాడ అప్పారావు, పోతల కృష్ణ, జాన్ రమేష్, బొండా పైడ్రాజు, జీవీ. రమణ, దాలయ్య, మూర్తి, బొడ్డ సన్యాసి, శాంతరావు, ద్రోణాద్రి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు స్కీముల హీరోలు కాదు - స్కాముల హీరోలు

- మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి
- స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాదాపు 2 లక్షల పైన విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చాం



మార్కాపురం (చైతన్యరథం) : ఏపీ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై కుట్ర పూరితంగా అక్రమ కేసులు బనాయించి రిమాండ్ విధించిన నేపథ్యంలో మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సోదరులు ఒకరోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. తదనంతరం ముస్లిం సోదరులు చంద్రబాబు నాయుడు త్వరగా ప్రజల మధ్యలోకి రావాలని శిబిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ.. మొదట గుజరాత్‌లో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని అక్కడ విజయవంతం అయిన నేపథ్యంలో ఆంధ్రాప్రదేశ్ లో కూడా నిబంధనలు అనుసరించి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాదాపు రెండు లక్షల పైన విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చారని వారిలో దాదాపు 85 వేల మంది విద్యార్థులు మంచి ఉద్యోగాల్లో సెటిల్ అయ్యారని వారందరూ ఇప్పుడు రోడ్ల మీదకు వచ్చి బాబుకి తమ సంఘీభావం ప్రకటిస్తున్నారని ఎన్నడు ఒక పెద్ద సంస్థను ఆంధ్రప్రదేశ్ కు తెలీని వైసిపి ప్రభుత్వం కుట్రపూరితంగా బాబుని అరెస్టు చేశారని ఇక ప్రజలు ఇది సహించే పరిస్థితుల్లో లేరని వైసీపీ ప్రభుత్వం కు లోకల్ చెల్లినట్టేనని తెలిపారు.

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా, ముస్లిం విద్యార్థులకు విదేశీ విద్య పథకం, మసీదుల రిపేర్లులకు నిధులు, ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనాలు మరియు పెళ్లి ముస్లిం జంటలకు షాది తోఫా ఎటువంటి ఆంక్షలు లేకుండా ఇచ్చిన వంటి ఇచ్చినటువంటి చరిత్ర చంద్రబాబు నాయుడుది. అదే ఇప్పటి వైసీపీ ప్రభుత్వంలో రంజాన్ తోఫా లేదు, విదేశీ విద్యకు నిధులు లేవు, వైయస్సార్ దుల్హన్ పథకం కింద ఎన్నికల ముందు లక్ష రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి ఇప్పుడు దుల్హన్ పథకం పొందాలంటే కచ్చితంగా 10వ తరగతి పాస్ కావాలని, కరెంట్ బిల్లులు తదితర సాకులతో ఈ పథకాన్ని నీరుగార్చి ముస్లిం సోదరులను నిలువున దగా చేశారని మండిపడ్డారు.

ముస్లిం మైనార్టీ సోదరులు ప్రధానంగా ఆధార పడే ఆటోమొబైల్ పరిశ్రమ వైసీపీ ప్రభుత్వ హయాంలో కుదేలైందని పక్క రాష్ట్రాలతో పోలిస్తే పెట్రోల్ డీజిల్ ధరలు లీటరుకు ఆరు నుండి ఎనిమిది రూపాయల దాకా ఎక్కువగా ఉంటుందని తద్వారా సంవత్సరాలకు కొన్ని వేల రూపాయలు ఒక కుటుంబంపై భారం పడుతుందని ఈ వైసిపి ప్రభుత్వంకు ముస్లిం మైనారిటీలపై కనికరం లేదని మైనారిటీలను ఈ వైసిపి పార్టీ ఇప్పటికీ ఓటు బ్యాంకుగానే చూస్తుందని వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీకి ముస్లిం మైనార్టీ సోదరులు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# తెలుగుదేశం బలం బీసీ నాయకత్వం: మాజీమంత్రి ప్రత్తిపాటి



- చంద్రబాబుకు బాసటగా బీసీ నేతల నిరాహార దీక్షలు

చిలకలూరిపేట (చైతన్యరథం): బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యంలో విస్తృత అవకాశాలు కల్పించింది తెదేపానేనని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ముందుండేలా బీసీలను ప్రోత్సహించామని పేర్కొన్నారు. ఉపకార వేతనాలతో విద్యార్థులు, స్వయం ఉపాధి రుణాలు, ఆదరణ వంటి పథకాలతో కుల వృత్తుల వారికి కొండంత అండగా తెదేపా నిలిచిందన్నారు. అధికారం కేవలం కొన్ని వర్గాలకే పరిమితం అన్న భావన మార్చి సమాజంలో అట్టడుగువర్గాల వారికి కూడా రాజకీయంగా అవకాశాలు కల్పించి వారి ఉన్నతికి బాటలు వేసిన పార్టీ తెదేపానేనని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 8వ రోజుకు చేరాయి. బుధవారం చంద్రబాబుకు బాసటగా బీసీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పార్టీ కార్యాలయంలో దీక్షలో కూర్చున్నారు. దీక్ష ముగింపు సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చాక బీసీలు అన్ని విధాలా అన్యాయానికి గురయ్యారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యల కారణంగా ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. సబ్ ప్లాన్ నిధుల నుంచి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వరకు ప్రతి అంశంలో నిరాదరణకు గురవుతున్నారన్నారు. ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించగా, చంద్రబాబు వాటిని 34 శాతానికి పెంచారన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక అందులో 10 శాతం కోత విధించిందన్నారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని సీఎం జగన్ గొప్పలు చెప్పుకొంటున్నా... వాటికి పైసా నిధులు ఇవ్వలేదన్నారు. సలహాదారు పదవుల్లో ఎందరు బీసీలను నియమించారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# సైకో పాలన నుంచి ప్రజలను కాపాడాలి

- తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మోహ్మద్ నసీర్ అహ్మద్



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నుంచి బయటపడేలా చూడాలని కోరుతూ తూర్పునియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. సందర్భంగా నసీర్ మాట్లాడుతూ... సైకో పాలన నుండి ప్రజలని కాపాడాలని అక్రమంగా అరెస్ట్ అయిన చంద్రబాబు త్వరగా విడుదల కావాలని కోరుకున్నారు. రాష్ట్రంలో భక్తులు గుడికి వెళ్లి పూజలు చేసుకునే హక్కులను ఈ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చిలక వెంకటేశ్వర్లు, పాశంకృష్ణ, వెంకటేశ్వర్లు, బషీర్, బాబురావు, మహేష్, పవన్, టీడీపీ నాయకులు పోతురాజు సమత, మహంకాళి నరసింహరావు, వెల్బురి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో ఏడు రోజులుగా కొనసాగుతున్న రిలే నిరహార దీక్షలు

- రిలే నిరహారదీక్షలలో కూర్చున్న నియోజకవర్గ ఎస్సీ, క్రిష్టియన్ అనుబంధ సంఘాల నాయకులు



మంగళగిరి (చైతన్యరథం): చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి రిమాండుకు తరలించడాన్ని నిరసిస్తూ మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరహారదీక్షలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. మంగళగిరి పట్టణంలోని వైష్ణవి కళ్యాణ మండపం పక్కన టీడీపీ నాయకులు చేపట్టిన సామూహిక రిలే నిరహారదీక్షలు కొనసాగుతున్నాయి. 'నేనుసైతం-బాబుతో" పేరుతో బుధవారం మంగళగిరి నియోజకవర్గ ఎస్సీ, క్రిష్టియన్ అనుబంధ సంఘాల అధ్వర్యంలో ఏడవ రోజు దీక్షా శిబిరాన్ని నిర్వహించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు దీక్షలను ప్రారంభించారు. చంద్రబాబు నాయుడుపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిన వైనాన్ని వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. సాయంత్రం రాష్ట్ర మాజీ మహిళ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్యలు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. రాష్ట్ర మాజీ మహిళ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం కక్షపూరిత వైఖరితో నియంతపాలన సాగిస్తుందని మండిపడ్డారు. కుట్రపూరితంగానే కేసులో ఇరికించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ప్రజా క్షేత్రంలోనే జగన్ నియంత పాలనకు టీడీపీ తగిన బుద్ధి చెప్తుందని హెచ్చరించారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ జగన్ రెడ్డి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రాష్ట్రంలో తిరుగుబాటు మొదలైందన్నారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా విజన్ ఉన్న నాయకుడిగా గుర్తింపు పొందిన వ్యక్తిని అక్రమ కేసుల్లో ఇరికించటం తగదన్నారు. రానున్న ఎన్నికలలో టీడీపీ గెలుపు ఖాయం అన్నారు. నియోజకవర్గ ఎస్సీ, క్రిష్టియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్ పాలనలో దళితులు అడుగడుగునా దగా పడుతున్నారని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఎస్సీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేయడమే గాకుండా, దళితులకు అందాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిందన్నారు. నాలుగేళ్లుగా ఎస్సీలకు ప్రత్యేకించి ఒక్క పథకం కూడా అమలు చేయలేదని విమర్శించారు..

# బాబుకు మద్దతుగా యర్రగొండపాలెంలో టీడీపీ శ్రేణుల ఆందోళన



యర్రగొండపాలెం (చైతన్యరథం): బాబుతో నేను బాబుకి తోడుగా నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ నియోజకవర్గంలో బీసీ నేతల ఆధ్వర్యం లో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు టీడీపీ ఇన్ ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మద్దతు పలికి దీక్ష చేపట్టారు. చంద్రబాబుపై పెట్టిన కేసుల ఎటువంటి ఆధారాలు లేవని, వ్యవస్థలను మ్యానేజ్ చేస్తూ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న జగన్ రెడ్డి పాలనకు త్వరలోనే చరమగీతం పాడాలని ఎరిక్షన్ బాబు కోరారు.

ఈ కేసులో సీఐడీ దగ్గర ఎటువంటి ఆధారాలు లేవని కేవలం కక్ష సాధింపులో భాగంగానే కేసు లు నమోదు చేశారని అన్నారు. అక్రమ కేసునుంచి చంద్రబాబు త్వరలోనే కడిగిన ముత్యం లా బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్ట్ సరికాదు

- మండపేటలో కొనసాగుతున్న రిలే నిరహారదీక్షలు



మండపేట (చైతన్యరథం) : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ మండపేటలో రిలే నిరహారదీక్షలు కొనసాగుతున్నాయి. మండపేట మున్సిపల్ కార్యాలయం వద్ద శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ఏర్పాటుచేసిన రిలే నిరహారదీక్ష శిబిరంలో మండపేట నియోజకవర్గ తెలుగురైతు కమిటీ సభ్యులు, బి.సి నాయకులు పాల్గొని దీక్ష చేపట్టారు. మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ వీరందరికీ దండలు వేసి దీక్ష ప్రారంభించారు. ఈ సంధర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ వైకాపా నీచ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

వైకాపా చేస్తున్న దుర్మార్గాలను ఎండగడుతున్నారనే అక్కస్సుతో తమ అధినాయకుడు చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు వైకాపా ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. అనంతరం దీక్ష చేపట్టిన వారందరికీ ప్రకాష్ , మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి నిమ్మరసం ఇచ్చి సాయంత్రం దీక్ష విరమింపజేశారు. ఈ దీక్ష శిబిరాన్ని పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు సందర్శించి, సంఘీభావం తెలియజేశారు.

# సైకో హటావో... సైకిల్ బచావో...

చైతన్యరథం



చిత్తూరు జిల్లా పూతలపట్టులో రిలేనిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న సప్తగిరి ప్రసాద్



అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గంలో రిలేనిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ ఇన్‌ఛార్జ్ బత్తుల తాతయ్య తదితరులు



శ్రీకాకుళంలో రిలేనిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న గుండ లక్ష్మీదేవి తదితరులు



టీడీపీ అధినేత అరెస్టును ఖండిస్తూ విశాఖ పశ్చిమలో నిరసన ర్యాలీ చేపట్టిన టీడీపీ నేతలు




శృంగవరపుకోట నియోజకవర్గంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన కోళ్ల లలిత కుమారి తదితరులు




విశాఖలో మేము సైతం అంటూ నేతల రిలే నిరాహార దీక్ష



చీరాలలో ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో నిరసన



విజయవాడలో కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తున్న టీఎన్‌టీయూసీ సభ్యులు



టెక్కలిలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులు



అధినేత విడుదలకై ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ధూళిపాళ్ళ



జంగారెడ్డిగూడెంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులు



శ్రీకాకుళం టౌన్ లో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



విజయనగరంలో టీడీపీ శ్రేణుల ప్రత్యేక పూజలు



విజయవాడలో గద్దె అనురాధ ఆధ్వర్యంలో పోస్టుకార్డుల ఉద్యమం



నరసరావుపేటలో చదలవాడ అధ్యక్షతన అఖిలపక్ష నేతల సమావేశం

# సైకో హటావో... సైకిల్ బచావో...

చైతన్యరథం



బద్వేలులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


విశాఖలో నల్లబెల్లూను ఎగురవేస్తున్న గండిబాజ్జి తదితరులు


శ్రీశైలం నియోజకవర్గంలో బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


మైదుకూరులో శ్రేణుల రిలేనిరాహార దీక్ష



కోడుమూరులో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



హిందూపురంలో రోడ్డుపై శ్రేణుల బైఠాయింపు



పత్తికొండలో అధినేతకు మద్దతుగా మైనార్టీ శ్రేణుల నిరసన


చంద్రబాబును విడుదల చేయాలంటూ కొవ్వూరులో శ్రేణుల రిలేనిరాహార దీక్ష


గోపాలపురంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


సంతనూతలపాడులో టీడీపీ శ్రేణులతో విజయ్ కుమార్ నిరసన



అనపర్తి రంగన్నపేటలో ఆందోళన వ్యక్తం చేస్తున్న నల్లమిల్లి


కోడూరులో రిలేనిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



నిడదవోలులో ఆందోళన బాట పట్టిన కార్యకర్తలు


తిరువూరులో టీడీపీ శ్రేణులు ఆందోళన


పెనుకొండలో రిలేనిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు

# సైకో హటావో... సైకిల్ బచావో...




ఎమ్మిగనూరులో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


రాజంపేటలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు


మదనపల్లెలో చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో నిరాహార దీక్ష


రాయచోటిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



నందికొట్కూరులో శ్రేణుల ఆందోళన



నంద్యాలలో భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో నిరసన


పెదకూరపాడులో శ్రేణులతో కలిసి ఆందోళన వ్యక్తం చేస్తున్న కొమ్మాలపాటి శ్రీధర్


జగ్గయ్యపేటలో ఆందోళన చేపట్టిన శ్రేణులు


కందుకూరులో శ్రేణుల రిలేనిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న బొల్లినేని వెంకటరామారావు


చంద్రగిరిలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు


పలమనేరులో చంద్రబాబు విడుదల కోసం డిమాండ్


కుప్పంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


గుంతకల్లులో శ్రేణులతో కలిసి నిరసన దీక్ష చేపట్టిన జితేంద్రగౌడ్


జమ్మలమడుగులో భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్ష



చిలకలూరిపేటలో టీడీపీ శ్రేణుల ఆందోళన



శింగనమలలో మైనార్టీ కార్యకర్తల రిలే నిరాహార దీక్ష



తాడిపత్రిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



జీడీ నెల్లూరులో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



చిత్తూరు పట్టణంలో శ్రేణుల ఆందోళన



విశాఖలో ప్రత్యేక పూజలు చేపట్టిన శ్రేణులు



రావులపాలెంలో శ్రేణుల రిలేనిరాహార దీక్ష



బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



తాడికొండలో రిలే దీక్ష చేపడుతున్న వారికి కండువాలు వేస్తున్న తెనాలి శ్రావణ్ కుమార్



చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ పోస్టు కార్డు ద్వారా తన నిరసన తెలుపుతున్న ఓ అభిమాని



పెద్దాపురంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



నెల్లూరులో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన



అనంతపురం అర్బన్ లో జనసేన కార్యకర్తల సంఘీభావం



కళ్యాణదుర్గంలో శ్రేణుల టీడీపీ శ్రేణుల ఆందోళన



పుట్టపర్తిలో పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన


మడకశిరిలో టీడీపీ శ్రేణుల ఆందోళన


దేవినేని ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన


మంత్రాలయంలో తిక్కారెడ్డి ఆధ్వర్యంలో నిరసన


కురుపాంలో శ్రేణుల నిరాహార దీక్ష


కారంచేడులో టీడీపీ శ్రేణుల ఆందోళన


మార్టూరులో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


ఆదోనిలో శ్రేణుల నిరాహార దీక్ష


చంద్రబాబుకు మద్దతుగా సంతకం చేస్తున్న ఓ బాలుడు


కమలాపురంలో మైనార్టీ సోదరుల రిలే నిరాహార దీక్ష


పర్చూరులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


వినుకొండలో జీవీ ఆంజనేయుల ఆధ్వర్యంలో నిరసన దీక్ష


చుండూరులో నక్కా ఆనందబాబు ఆందోళన


పోలవరంలో టీడీపీ శ్రేణుల ఆందోళన


బుద్దా నాగజగదీశ్వరరావు ఆధ్వర్యంలో కళ్లగంతులతో నిరసన


నూజివీడులో టీడీపీ శ్రేణుల ఆందోళన

# చారిత్రక మహిళా రిజర్వేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం




న్యూఢిల్లీ: చారిత్రక మహిళా రిజర్వేషన్ బిల్లు (నారీ శక్తి వందన్ అధినియం)కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. సుమారు 8 గంటల చర్చ తర్వాత ఈ బిల్లుపై ఓటింగ్ నిర్వహించారు. రాజ్యాంగాన్ని సవరించాల్సి ఉండటంతో స్లిప్‌ల ద్వారా ఓటింగ్ చేపట్టారు. సభలో ఉన్న మొత్తం 456 సభ్యుల్లో 454 మంది సభ్యులు బిల్లుకు అనుకూలంగా ఓటు వేశారు. ఎంఐఎంకు చెందిన ఇద్దరు సభ్యులు మహిళా బిల్లును వ్యతిరేకించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే ఈ బిల్లుకు సుమారు 27 ఏండ్ల తర్వాత మోక్షం లభించింది. అయితే డీలిమిటేషన్ తర్వాతే మహిళలకు రిజర్వేషన్ కోటా అమలుకానున్నది.

కాగా, ఈ నెల 19న కొత్త పార్లమెంట్ భవనంలోని లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు చారిత్రక రోజుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లును ఆమోదించాలని ప్రతిపక్షాలను కోరారు. బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై సుమారు ఎనిమిది గంటలపాటు చర్చ జరిగింది. సాయంత్రం ఓటింగ్ నిర్వహించిన తర్వాత చారిత్రక మహిళా రిజర్వేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. కొత్త పార్లమెంట్ భవనంలో పాస్ అయిన తొలి బిల్లుగా ఇది చారిత్రకెక్కింది. 2010లో తొలిసారి రాజ్యసభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందింది. అనంతరం 13 ఏళ్ల తర్వాత బుధవారం లోక్‌సభలో కూడా ఆమోదించడంతో ఈ చారిత్రక బిల్లుకు మోక్షం లభించినట్లయ్యింది. దీంతో లోక్‌సభలో మహిళా సీట్ల సంఖ్య 181కు పెరుగనున్నది.

**మహిళా బిల్లు బీజేపీకి రాజకీయ అంశం కాదు : అమిత్‌షా**

కొన్ని పార్టీలకు మహిళా రిజర్వేజన్ బిల్లు రాజకీయ అంశం కావచ్చేమో కానీ, బీజేపీకి ఎంతమాత్రం కాదని, తమ పార్టీకి, తమ నేత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఈ బిల్లు మహిళా సాధికారతకు చెందిన అంశమని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కొత్త శకానికి ఆరంభమని, మహిళా ప్రగతికి సంబంధించిన విజన్‌ను ప్రధాని మోదీ జి-20లో అవిష్కరించారని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో బుధవారంనాడు జరిగిన చర్చలో అమిత్‌షా పాల్గొంటూ, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును తమ ప్రభుత్వం మంగళవారంనాడు పార్లమెంటులో ప్రవేశపెట్టిందని, భారత పార్లమెంటరీ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించ వలసిన రోజు ఇదని అన్నారు. ప్రధానమంత్రిగా మోదీ ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి మహిళా భద్రత, గౌరవం, సమప్రాధాన్యం అనేవి ప్రభుత్వానికి కీలక ప్రాధాన్యతలుగా ఉన్నాయన్నారు. దేశానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడం, విధానాల రూపకల్పనలో మహిళలకు భాగస్వామ్యాన్ని ఈ బిల్లు కల్పిస్తుందని చెప్పారు.

## కెనడాలో జాగత్తగా ఉండాలని

# భారతీయ విద్యార్థులకు కేంద్రం సూచన



న్యూఢిల్లీ /ఒట్టావా: భారత్, కెనడా మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో 'అత్యంత అప్రమత్తంగా ఉండండి' అని కెనడాలోని భారతీయులకు కేంద్ర ప్రభుత్వం సూచించింది. కెనడాలోని ఖలిస్థాన్ అనుకూల అంశాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలన్న భారత్ పిలుపు పట్ల ఆ దేశ ప్రభుత్వం ఉదాసీనత కారణంగా ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించినట్లు తెలిపింది. దీంతో కెనడాలో భారత వ్యతిరేక కార్యకలాపాలు, రాజకీయ ప్రేరేపిత, ద్వేషపూరిత నేరాలు, హింస పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. భారత వ్యతిరేక ఎజెండాను వ్యతిరేకించే భారత పౌరులకు బెదిరింపులు వస్తున్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో కెనడాలోని భారత పౌరులు, విద్యార్థులు, ఆ దేశానికి వెళ్లాలనుకునే భారతీయులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో కెనడాలోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని భారత పౌరులను కోరింది. ఈ మేరకు బుధవారం సూచనలు జారీ చేసింది. ఒట్టావాలోని భారత హైకమిషన్ వెబ్‌సైట్ ప్రకారం కెనడాలో 2,30,000 మంది భారతీయ విద్యార్థులు, 7,00,000 మంది ప్రవాస భారతీయులు ఉన్నట్లు అంచనా. కాగా, జూన్‌లో కెనడా భూభాగంలో జరిగిన ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యకు భారత ప్రభుత్వంతో సంబంధం ఉందని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో సోమవారం హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఆరోపించారు. హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యకు భారత ప్రభుత్వ ఏజెంట్లతో సంబంధం ఉందన్న దానికి నమ్మదగిన ఆధారాలు ఉన్నాయని తెలిపారు.

భారత్‌ను రెచ్చగొట్టడం లేదన్న ఆయన, నిజ్జర్ హత్యను అత్యంత తీవ్రంగా పరిగణించాలని భారత ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో వ్యాఖ్యల నేపథ్యంలో ఇరు దేశాలు తమ తమ దౌత్య అధికారులను బహిష్కరించాయి. అలాగే కెనడా ఆరోపణలను భారత్ ఖండించింది. ఇవి కల్పితం, విద్దూరమని విమర్శించింద. ఈ నేపథ్యంలో భారత్, కెనడా సంబంధాలపై చర్చించేందుకు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రధాని మోదీని కొత్త పార్లమెంట్ హౌస్‌లో బుధవారం కలిశారు.

# మరో రెండు రోజుల్లో చంద్రుడిపై సూర్యోదయం

## - విక్రమ్, ప్రజ్ఞాన్ రీస్టార్ట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోన్న ఇస్రో



బెంగుళూరు : చంద్రుడి దక్షిణ ధ్రువంపై మరో రెండు రోజుల్లో తెల్లవారబోతోంది. జాబిల్లి ఉపరితలంపై నిద్రాణ స్థితిలో ఉన్న చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను రీస్టార్ట్ చేయడం కోసం ఇస్రో శాస్త్రవేత్తలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రాత్రిపూట అక్కడి మైనస్ 200 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలను ల్యాండర్, రోవర్ తట్టుకోవడం.. సూర్యరశ్మిని స్వీకరించి రీఛార్జి కావడంపైనే ఇది ఆధారపడి ఉంది. చంద్రయాన్-3 ల్యాండింగ్ ప్రదేశం శివ్‌శక్తి పాయింట్ వద్ద పగటి సమయం ముగియడంతో సెప్టెంబరు 2, 4 తేదీల్లో ల్యాండర్, రోవర్‌లను ఇస్రో నిద్రపుచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే అవి చంద్రుడికి సంబంధించి విలువైన సమాచారాన్ని మనకి అందించాయి. జాబిల్లి దక్షిణ ధ్రువంపై ఒకరోజు అంటే భూమిపై 14 రోజులు పనిచేసేలా చంద్రయాన్-3ను రూపొందించారు. ల్యాండింగ్ ప్రాంతంలో సూర్యోదయం కోసం మరో రెండు రోజులు వేచిచూడాల్సి ఉందని, సెప్టెంబరు 22 తర్వాత రోవర్, ల్యాండర్‌లను మేల్కొలిపేందుకు ప్రయత్నిస్తామని ఇస్రో శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే, అక్కడ రాత్రిపూట వాతావరణం తట్టుకుని, అవి మళ్లీ రీస్టార్ట్ అయితే అద్భుతమే. ఒకవేళ విక్రమ్, ప్రజ్ఞాన్ నిద్రాణ స్థితి నుంచి మేల్కొనకపోయినా వాటిని భూ కక్ష్యలో ఉన్న వస్తువుల మాదిరిగా అంతరిక్ష వ్యర్థాలుగా పరిగణించరు. ఇవి చంద్రుడి ఉపరితలంపై ఉంటాయి. జాబిల్లిపై అన్వేషణలో భారత్ మార్గదర్శక విజయాలను సూచిస్తాయి. చంద్రునిపై భారతదేశానికి శాశ్వత రాయబారులుగా ఉంటాయి. చంద్రుడిపై అన్వేషణలో భారత్ సాహసోపేతమైన ముందడుగును చంద్రయాన్-3 సూచిస్తుంది. సూర్య కాంతి ద్వారా పనిచేసే విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్.. క్కడి మైనస్ 200 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతకు పని చేయకుండా పోతాయని భావించిన ఇస్రో పగటి సమయం ఉండగానే వాటిని నిలిపివేసింది. ఈ క్రమంలోనే ముందుగానే స్లీప్ మోడ్‌లో ఉంచింది. చంద్రయాన్-3 అనుకున్న లక్ష్యానికి మించి అద్భుతంగా పనిచేసిందని ఇస్రో ఇప్పటికే ప్రకటించింది. ఫలితాలతో సంబంధం లేకుండా ఇవి అంతరిక్ష పరిశోధనలో భారత్ అద్భుతమైన విజయాలు, చంద్రుని రహస్యాలను ఛేదించాలనే శాస్త్రవేత్తల తపనకు ఎప్పటికీ నిదర్శనంగా మిగిలిపోతాయి. చంద్రుడి ఉపరితలంపై సిలికా, కాల్షియం, హైడ్రోజన్, ఆక్సిజన్ సహా అనేక మూలకాల జాడను చంద్రయాన్-3 కనిపెట్టింది. వాటికి సంబంధించిన వివరాలను కూడా ఇస్రో భూ కేంద్రానికి పంపించింది. అత్యంత ఖరీదైన మూలకాల్లో ఒకటైన హీలియం 3.. చంద్రుడిపై సమృద్ధిగా ఉందని ఇప్పటివరకు జరిపిన పరిశోధనల్లో వెల్లడైంది.

# మహిళల తరపున పురుషులు మాట్లాడకూడదా?



**- మహిళా బిల్లుపై మహిళలే మాట్లాడాలా..?**

**- అధీర్ రంజన్‌కు అమిత్‌షా కౌంటర్..!**

న్యూఢిల్లీ : మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో చర్చలో ఆసక్తికర ఘట్టం చోటుచేసుకుంది. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే మాట్లాడుతుండగా ఆయన ప్రసంగానికి కాంగ్రెస్ విపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి అంతరాయం కలిగించారు. దీంతో హెూం మంత్రి అమిత్‌షా జోక్యం చేసుకుని "మహిళల తరపున పురుషులు మాట్లాడకూడదా?" అని ప్రశ్నించారు. తొలుత ప్రసంగించే అవకాశం రాకపోవడంతో ఆయన అసూయపడుతున్నట్టు కనిపిస్తోందంటూ ఛలోక్తులు విసిరారు.

'నారీశక్తి వందన్ అధినియం'పై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ మాట్లాడిన అనంతరం బీజేపీ ఎంపీ నిశికాంట్ దూబే ప్రసంగించేందుకు నిలబడ్డారు. ఆ వెంటనే మహిళా రిజర్వేషన్ బిల్లుపై మాట్లాడేందుకు ప్రభుత్వం ఒక మహిళా ఎంపీని నామినేట్ చేయాలని అధీర్ రంజన్, ఇతర ఎంపీలు డిమాండ్ చేశారు. దీంతో సభలో కొద్దిసేపు గందరగోళం తలెత్తింది. దీంతో అమిత్‌షా జోక్యం చేసుకున్నారు. దూబే ప్రసంగాన్ని అడ్డుకోవడంపై నిలదీస్తూ, మొదటిగా ప్రసంగించేందుకు అవకాశం ఇవ్వకపోవడంతో అధీర్ రంజన్ అసూయపడుతుందన్నారు.

అధీర్ రంజన్‌ను ఒక విషయం అడగాలనుకుంటున్నాను. మహిళల పట్ల మహిళలే జాగ్రత్తలు తీసుకోవాలా? వారి గురించి పురుషులు మాట్లాడకూడదా? మీరు ఏ తరహా సమాజాన్ని కోరుకుంటున్నారు? మహిళా సంక్షేమం, మహిళా అంశాల విషయంపై సోదరులు ఒక అడుగు ముందుంటారు. అది మన దేశ సంప్రదాయం. మహిళా సంక్షేమం గురించి ఆలోచించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. మా (బీజేపీ) తరఫున నిషికాంత్ మాట్లాడాలనుకుంటే మీకున్న (అధీర్) అభ్యంతరం ఏమిటి? మీకు మొదటగా మాట్లాడేందుకు అవకాశం రాలేదు. అందువల్ల కొద్దిపాటి అసూయగా ఉన్నట్టు కనిపిస్తోంది" అని అమిత్‌షా నవ్వుతూ ఛలోక్తులు విసిరారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మంగళవారంనాడు లోక్‌సభలో ప్రవేశపెట్టగా, బుధవారం మధ్యాహ్నం 11 గంటల నుంచి బిల్లుపై చర్చ మొదలైంది. బిల్లుపై సోనియాగాంధీ చర్చను ప్రారంభిస్తూ, బిల్లుకు తమ పార్టీ మద్దతిస్తోందని, తక్షణం దీనిని అమలు చేయాలని కోరారు. బిల్లు అమలులో జాప్యం జరిగితే అది దేశంలోని మహిళలకు అన్యాయం జరిగినట్టే అవుతుందని అన్నారు. కాగా, ఈ బిల్లును రాజ్యసభలో గురువారం ప్రవేశపెట్టనున్నారు.

# నోటీస్ ఇవ్వకుండా రాజీనామా చేశారని కోర్టును ఆశ్రయించిన విమాన సంస్థ




ఢిల్లీ : ఏదైనా సంస్థలో జాబ్ మానే స్తున్నాం, లేదా జాబ్ టర్మినెట్ అవుతుందంటే తప్పని సరిగా నోటీస్ పీరియడ్‌లో వర్క్ చేయాల్సి ఉంటుంది. వ్యవధి కంపెనీ.. కంపెనీకి మధ్య తేడా ఉంటుంది. అయితే ఓ విమానాయాన సంస్థ తమ సంస్థ ఉద్యోగులు నోటీస్ చేయకుండా మానేశారని కోర్టు మెట్లెక్కింది. వివరాలు.. ఢిల్లీకి చెందిన ఆకాసా ఎయిం అనే విమాన సంస్థ నుంచి ఆగస్టు 7, 2022లో పెద్దఎత్తున ఉద్యోగుల రాజీనామా చేశారు. నోటీస్ పీరియడ్ చేయకుండా కంపెనీకి సమాచారం ఇవ్వకుండా వారంతా మానేశారు. దీంతో సెప్టెంబర్ వరకు పెద్ద సంఖ్యలో విమానాలు రద్దు చేయాల్సి వచ్చింది.

ప్రయాణీకుల అవస్థలతో పాటు, కంపెనీ నష్టాల్లోకి వెళ్లిపోయింది. దీంతో కంపెనీ నోటీస్ చేయకుండా ఉద్యోగాలు మానేసిన పైలెట్లపై చర్యలు తీసుకునేలా డీజీసీఏను ఆదేశించాలని సంస్థ ఢిల్లీ కోర్టును ఆశ్రయించింది. దీంతో పాటు అదాయం కోల్పోయినందుకుగానూ ఉద్యోగుల నుంచి నష్టపరిహారం ఇప్పించాలని కోర్టుకు విన్నవించింది. స్పందించిన కోర్టు విచారణను ఈ నెల 22కి వాయిదా వేసింది.

# కెనడాను వదిలి భారత్‌కు వెళ్లిపోండి..

## - హిందువులకు సిక్కుస్ ఫర్ జస్టిస్ హెచ్చరిక

ఖలిస్తాన్ అనుకూల నాయకుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ మరణంపై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో బారత్‌పై చేసిన ఆరోపణల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న భారత సంతతి ప్రజలలో.. ముఖ్యంగా హిందువులలో ఆందోళన నెలకొంది. తాజాగా ఖలిస్తానీ అనుకూల సంస్థ అక్కడి భారతీయ మూలాలున్న పౌరులకు హెచ్చరికలు జారీ చేసింది. భారత సంతతికి చెందిన హిందువులు కెనడాను విడిచి పెట్టి భారత్‌కు సిక్కుస్ ఫర్ జస్టిస్ వెళ్లిపోవాలని హెచ్చరించింది. ఇండో-హిందూ కెనడాను విడిచిపెట్టండి. మీరు భారత్‌కు మద్దతు ఇవ్వడమే కాకుండా ఖలిస్తాన్ అనుకూల సిక్కుల మాటలు, వ్యక్తీకరణ అణచివేతకు మద్దతు ఇస్తున్నారని ఎస్ఎఫ్ లీగల్ కౌన్సెల్ న్యాయవాది గురుపత్వంత్ పన్నూన్ ఓ వీడియోలో పేర్కొన్నారు. ఈ వీడియోలోని సందేశం వైరల్‌గా మారింది. ఎస్ఎఫ్‌జే 2019లో భారతదేశంలో నిషేధించబడిన ఖలిస్తాన్ అనుకూల సంస్థ. అలాగే భారతీయ హిందువులను హెచ్చరించిన పన్నూన్‌ను గతంలోనే భారత్ ఉగ్రవాదిగా ప్రకటించింది. పన్నూన్ బెదిరింపు వీడియోపై కామెంటేటర్ రూపా సుబ్రమణ్య స్పందించారు. రంగుల ప్రజలందరూ కెనడాను విడిచి వెళ్లిపోవాలని ఒక శ్వేతజాతి ఆధిపత్యవాది బెదిరించి ఉంటే, అల్లర్లను ఊహించండి. కెనడాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఓ ఖలిస్తానీ హిందువులను బెదిరిస్తే అందరూ కళ్లు మూసుకుని మరోలా చూస్తున్నారని ఆయన ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు చేశారు. అక్కడి హిందూ కెనడా మంత్రి అనితా ఆనంద్ శాంతియుతంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




న్యాయ ప్రక్రియను యథాతథంగా కొనసాగించాల్సిన సమయం ఇది. మనమందరం ప్రశాంతంగా, ఐక్యంగా, సానుభూతితో ఉంటాం అని ఆయన ఎక్స్ (ట్విట్టర్)లో తెలిపారు. ఈ ఏడాది జూన్‌లో జరిగిన నిజ్జర్ హత్యకు, భారత ప్రభుత్వ ఏజెంట్లకు మధ్య సంబంధం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో సోమవారం వ్యాఖ్యానించడంతో పన్నూన్ నుంచి ఈ వీడియో బయటకు వచ్చింది. అయితే ఆయన వాదన అసంబద్ధం, ప్రేరేపితమని భారత్ మంగళవారం కొట్టిపారేసింది. ఈ పరిణామం జరిగిన కొద్ది గంటల్లోనే ట్రూడో స్పందించారు. కెనడా ఎవరినీ రెచ్చగొట్టడం లేదని, అలాగే రెచ్చగొట్టాలని కూడా చూడటం లేదని అన్నారు.

### కెనడాలోని భారతీయులకు అత్యంత అప్రమత్తంగా ఉండండి.. భారత విదేశాంగ శాఖ సూచన

ఖలిస్థాన్ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసు మధ్య కెనడా-భారత్ మధ్య దౌత్యపరమైన ఉద్రికత్తలు కొనసాగుతున్నాయి. తాజాగా కెనడాలోని భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం అడ్వైజరీ జారీ చేసింది. అ దేశంలోని పౌరులు, విద్యార్థులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. కెనడాలో భారత వ్యతిరేక కార్యకలాపాలు, రాజకీయ అండతో జరుగుతున్న విద్వేషపూరిత నేరాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న భారతీయులు తమ ప్రయాణాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఇండియా వ్యతిరేక ఎజెండాను వ్యతిరేకిస్తున్న భారత కమ్యూనిటీ ప్రజలను, మన దౌత్యవేత్తలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల కాలంలో బెదిరింపులు వస్తున్నాయి. అందువల్ల అలాంటి హింసాత్మక ఘటనలు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లొద్దని కోరుతున్నాం" అని కేంద్ర విదేశాంగ శాఖ బుధవారం ప్రకటన విడుదల చేసింది. కెనడాలోని భారత పౌరులు ఒట్టావాలోని హైకమిషన్ లేదా టొరంటో, వాంకోవర్‌లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా వద్ద తమ పేర్లను నమోదు చేసుకోండి. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నప్పుడు మిమ్మల్ని వేగంగా సంప్రదించేందుకు వీలవుతుంది" అని విదేశాంగ శాఖ తమ అడ్వైజరీలో సూచించింది.

# కాశ్మీర్‌లో పాక్ ఉగ్ర కుట్రలు ఐరాసలో బట్టబయలు

ఉగ్రవాదాన్ని ఎగదోసేందుకు దాయాది పాకిస్థాన్ చేస్తున్న కుట్రలను ఐక్యరాజ్యసమితిలో కశ్మీరీ సామాజిక కార్యకర్త బట్టబయలు చేశారు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి (యుఎన్‌హెచ్ఆర్‌సీ)లో శ్రీనగర్ కేంద్రంగా పనిచేస్తున్న కశ్మీరీ సామాజిక కార్యకర్త తస్లీమా అక్తర్ మాట్లాడుతూ పొరుగు దేశం పెంచిపోషిస్తోన్న ఉగ్రవాదులు కశ్మీర్‌లో ఏ విధంగా మారణకాండకు పాల్పడుతున్నారో కళ్లకు కట్టినట్లు వివరించారు. ఇవి చాలా వరకు బయటి ప్రపంచానికి తెలియని కథలని పేర్కొంటూ పాక్ సహకారంతో ఉగ్రదాదుల కారణంగా చాలా మంది మహిళలు బిడ్డలు, భర్తలను కోల్పోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 'నా చిన్నతనం నుంచి పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం కారణంగా అమాయకుల హత్యలను నేను చూశాను.. మహిళలు, పిల్లల భరించలేని బాధలు.. ఈ ఉగ్రవాదుల చేతుల్లో బలైన బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా కృషి చేయడానికి నన్ను నడిపించాయి' అంటూ ఆమె పేర్కొన్నారు. ఉగ్రవాద ఊచకోతలకు బలైన కన్నీటి గాథలతో ఇక్కడ వచ్చానని చెబుతూ తాను ఉగ్రవాదం బాధితుల పిల్లలను అనేకమందిని కలుసుకొని, వారి గాథలను తెలుసుకున్నారని ఆమె చెప్పారు. తమకు సహకరించడానికి నిరాకరించిన అమాయకులు అనేకమందిని పాక్ ఉగ్రవాదులు హతమార్చారని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. వారిలో చాలా మంది కుటుంబానికి ఏకైక జీవనాధారంగా ఉన్నారని, కశ్మీర్‌లో కుటుంబాల మనుగడ కష్టమైందని ఆమె వాపోయారు. తీవ్రవాద బాధిత కుటుంబాల దయనీయమైన, భావోద్వేగ కథలు ఉన్నాయి. ఈ శూన్యాన్ని రాబోయే అనేక తరాల వరకు పూరించలేం. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం వల్ల స్వాతంత్ర్య సమరయోధులు, కశ్మీర్ ప్రజలు ఎలాంటి బాధలు పడ్డారో ప్రపంచం తెలుసుకోవాలి అని ఆమె స్పష్టం చేశారు. కశ్మీర్ ప్రజలు సంతోషంగా జీవించేలా ఇలాంటి అమానవీయ చర్యలకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మానవహక్కుల కౌన్సిల్‌కు ఆమె విజ్ఞప్తి చేశారు. దాయాది ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా దిగజారిపోయినా కశ్మీర్ లోయలో ఉగ్రవాదాన్ని పోషించేందుకు సహకారం మాత్రం ఆపలేదు. అంతేకాదు, పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని పదే పదే తూట్లు పొడుస్తూ నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాదుల చొరబాటుకు సహకరిస్తూనే ఉంది.

## న్యూజిలాండ్‌లో 6.2 తీవ్రతతో భూకంపం



న్యూజిలాండ్‌లోని సౌత్ ఐలాండ్‌లో 6.2 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 9:14 సంభవించిందని తెలిపారు. భూకంప కేంద్రం క్రైస్ట్‌చర్చ్‌కు పశ్చిమాన 124 కిలోమీటర్ల దూరంలో భూమి ఉపరితలం నుంచి 11 కిలోమీటర్ల దిగువన ఉన్నట్లు నివేదించబడింది. జియోనెట్ వెబ్‌సైట్ ప్రకారం, దాదాపు 15,000 మంది ప్రజలు భూకంపాన్ని అనుభవించినట్లు నివేదించబడింది. భూకంపం తీవ్ర భయాందోళనలకు గురిచేసింది, ప్రజలు తమ ఇళ్లలో నుండి బయటకు పరుగులు తీశారు.

## అజర్‌బైజాన్‌లో సైనికుల దాడి

### - 25మంది మృతి

అర్మేనియన్ నియంత్రిత కరాబాఖ్లో అజర్బైజాన్ సైనికుల దాడిలో 25 మంది మరణించారు. అజర్బైజాన్ సోమవారం అర్మేనియా అధీనంలో ఉన్న బ్రేక్‌అవే రీజియన్లో సైనిక చర్యను ప్రారంభించింది. అజర్బైజాన్ సైనిక దాడి ఫలితంగా మంగళవారం నాడు 25 మంది మరణించారని నగోర్నో-కరాబఖ్‌ని విడిపోయిన ప్రాంతంలోని వేర్పాటువాద అర్మేనియన్ మానవ హక్కుల అధికారి తెలిపారు. ఈ సైనికుల దాడిలో 29 మంది పౌరులతో సహా 138 మంది గాయపడ్డారు. అజర్బైజాన్ అర్మేనియన్- నియంత్రిత కరాబాఖ్లోకి సైన్యాన్ని పంపింది. ఈ సైనిక దాడితో పొరుగున ఉన్న అర్మేనియాతో కొత్త యుద్ధ ముప్పును పెంచింది.

# ఏలియన్ శవాలు నిజమేనన్న మెక్సికో ల్యాబ్ పరీక్షలు



గ్రహాంతర వాసులు లేదా ఏలియన్స్‌పై ఎప్పుడూ ఏదో ఒక చర్చ జరుగుతూనే ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఇటీవల మెక్సికో పార్లమెంటులోకే రెండు విచిత్రమైన అవశేషాలను తీసుకువచ్చిన పరిశోధకులు.. అవి గ్రహాంతర వాసులవని తెలిపారు. వెయ్యేళ్ల కిందటి అవశేషాలు పేర్కొన్నారు. దీంతో మరోసారి గ్రహాంతర వాసులపై మరోసారి చర్చ మొదలైంది. అయితే ఈ పరిణామాల వాస్తవికతపై చాలామంది ప్రశ్నలు లేవనెత్తారు. అయితే "గ్రహాంతర శవాల" యొక్క ప్రామాణికతను నిరూపించ డానికి మెక్సికన్ వైద్యులు విస్తృతమైన ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. హై టెక్నాలజీని ఉపయోగించి ఎక్స్-రే, సిటీ స్కాన్ పరీక్షలు చేపట్టారు.

ఈ పరిశోధన "గ్రహాంతర శవాలు" సమీకరించబడలేదని లేదా అవకతవకలు చేసి సృష్టించబడలేదని వెల్లడించింది. హెల్త్ సైన్సెస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ - మెక్సికన్ నేవీ డైరెక్టర్ జోస్ డి జీసస్ జల్సే బెనిటెజ్ నేతృత్వంలోని పరిశోధనలు సోమవారం నూర్ క్లినిక్ నుంచి యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయబడ్డాయి. అందులో ఈ అవశేషాలు మానవుల చేత కృత్రిమంగా సృష్టించబడలేదని స్పష్టం చేశారు. వాటి నివేదికలు, తయారీలో లేదా ఏ విధంగానూ అవకతవకలు జరగలేదని పరిశోధనలు వెల్లడించాయి. అవి ఒకే అస్థిపంజరంలోని భాగాలని, ఇతర ముక్కలతో అనుసంధానించబడలేదని తెలిపాయి.

గత వారం మెక్సికో పార్లమెంటులో గ్రహాంతర శవాలను సమర్పించారు. ఈ క్రమంలోనే గ్రహాంతర శరీరాలపై తన వివరణాత్మక అధ్యయనంలో.. శవాల పుర్రెలను తారుమారు చేసినట్లు ఎటువంటి ఆధారాలు కనుగొనలేదని డాక్టర్ బెనిటెజ్ పేర్కొన్నారు. గ్రహాంతర శరీరాలు నిర్మించబడలేదని, బదులుగా ఒకే అస్థిపంజరానికి చెందినవని దర్యాప్తులో తేలింది.

ఇంకా, పరిశోధనా బృందం నమూనాలలో ఒకటి చెక్కుచెదరకుండా ఉందని, గర్భధారణలో ఉందని పేర్కొంది. ఆరోపించిన గ్రహాంతరవాసుల అస్థిపంజరం పొత్తికడుపులో పెద్ద గడ్డలు, సంభావ్య గుడ్లు ఉన్నట్లు కనుగొనబడిన సాక్ష్యం ద్వారా ఈ వాదనకు మద్దతు లభించింది. ఇక, 'ఏలియన్ బాడీలు' ఏ విధంగానూ సేకరించబడలేదని లేదా తారుమారు చేయలేదని నివేదికలు చెబుతున్నాయని పరీక్షను నిర్వహించిన బెనిటెజ్ తెలిపారు.

## ఈజిప్టులో బయటపడ్డ గుప్త నిధులు



ఈజిప్టు అనగానే పిరమిడ్లు గుర్తొస్తాయి. అంతేనా భారీ కట్టడాలు, పురాతన సంస్కృతి, అద్భుతమైన వారసత్వ సంపద ఆ దేశ సొంతం. ఈజిప్టు అంటేనే ప్రత్యేకమైన చరిత్ర కలిగిన దేశం అని అందరికీ తెలిసిందే. అయితే తాజాగా ఈ దేశంలో మరింత సంపద బయటపడింది. ఈజిప్టులోని మధ్యధరా సముద్ర తీరంలో నీటిలో మునిగిపోయిన ఆలయం ఉన్న ప్రదేశంలో ఎన్నో నిధులు, మరెన్నో రహస్యాలు లభ్యమైనట్లు యూరోపియన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అండర్ వాటర్ ఆర్కియాలజీ European Institute for Underwater Archaeology మంగళవారం ఓ వార్తా ప్రకటనలో వెల్లడించింది. ఫ్రాన్స్‌కు చెందిన మెరైన్ ఆర్కియాలజిస్ట్ ఫ్రాంక్ గాడ్డియో నేతృత్వంలోని బృందం అబౌకిర్ తీరంలోని పురాతన ఓడరేవు నగరమైన థోనిస్-హెరాక్లియోన్‌లో పరిశోధనలు చేశారు. ఇక్కడ సముద్రంలో మునిగిపోయిన అమున్ దేవుడి దేవాలయం ఉన్న ప్రదేశంలో తమకు సంపద లభ్యమైనట్లు IEASM వెల్లడించింది. ఈ బృందం ఎక్కువగా నగరం సౌత్ కెనాల్‌ను పరిశోధించింది. ఆ ప్రాంతంలో క్రీ.పూ రెండవ శతాబ్దం మధ్య కాలంలో వచ్చిన ఓ విపత్తు సమయంలో పురాతన ఆలయపు భారీ రాతి స్తంభాలు కూలిపోయినట్లు గుర్తించారు.

# చంద్రబాబు గారి హయాంలో స్కిల్ డెవలప్మెంట్



| టిడిపి హయాంలో సంవత్సరం | రిజిస్టర్ అయిన విద్యార్థులు | స్కిల్ ట్రైనింగ్ అయిన వారు | ఉద్యోగాలు వచ్చిన వారు |
|---|---|---|---|
| 2016-17 | 2,81,629 | 17,629 | 5100 |
| 2017-18 | 5,09,801 | 44,204 | 7035 |
| 2018-19 | 4,05,223 | 2,10,365 | 52309 |
| 2019-20 | 2,13,903 | 36,227 | 15,372 |
| Total | 14,10,556 | 3,08,425 | 79,1816 |

| వైసీపీ హయాంలో సంవత్సరం | రిజిస్టర్ అయిన విద్యార్థులు | స్కిల్ ట్రైనింగ్ అయిన వారు | ఉద్యోగాలు వచ్చిన వారు |
|---|---|---|---|
| 2020-21 | 85,817 | 28,698 | 3168 |
| 2021-22 | 84,225 | 8126 | 341 |
| 2022-23 | 88,215 | 9090 | 2268 |
| 2023-24 | 19,138 | 1159 | 121 |
| Total | 2,77,395 | 47,673 | 5,898 |




# జగన్ రెడ్డి హయాంలో కిల్ డెవలప్మెంట్